నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

పది ఫలితాలలలో బ్రైట్ పాఠశాల జయకేతనం

నవ తెలంగాణ మహబూబ్ నగర్





మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణ కేంద్రంలోని బ్రైట్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిం చారని పాఠశాల ప్రిన్సిపల్ ఓం ప్రకాష్ తెలిపారు. బి. హర్షవర్ధన్ 9.8, కె.హర్షితా రెడ్డి9.8, బి. అద్వైత్ రెడ్డి 9.7, వి. నవ్య 9.5, ఎ.తేజశ్రీ 9.5,ఎన్. అఖిల్ 9.5, పి .డానరోస్ 9.5, కె.సాయి ప్రణవ్ 9.3, ఎస్.పరేశ్ 9.3,ఎస్.నీరజ్ 9.3,డి. యశశ్విని 9.0 పాయింట్స్ సాధించారు. పరీక్షకు 27 మంది విద్యార్థులు హాజరవుగా మొత్తం 100శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపరచడానికి దోహదపడిన పాఠశాల ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విద్యార్థులను కరస్పాండెంట్ జైన రాఘవేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన పల్లవి

- అభినందించిన జిల్లా కలెక్టర్ రవి నాయక్

నవతెలంగాణ-గండీడ్



మండలంలోని వెన్నచెడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు మంగళవారం వెలువడిన పది ఫలితాల్లో సత్తా చాటారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10/10 జీపీఏ సాధించి జిల్లా టాపర్ గా నిలిచిన విద్యార్థిని పల్లవి.అదే పాఠశాల9 మంది విద్యార్థులు 9,10 మధ్య ప్రతిభ కనబరిచి సత్తా చాటారు.వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని గండీడ్ బాలుర, బాలికల,సల్కార్ పెట్,బల్సురుగొండ,వెన్నచెడ్, చిన్న వార్వాల్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉత్తమ ఫలితాలు రావడంతో ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. 10/10 జీపీఏ సాధించినవెన్నచెడ్ మోడల్ స్కూల్ విద్యార్థిని పల్లవిని జిల్లా కలెక్టర్ రవి నాయక్,జిల్లా విద్యాధికారి రవీందర్,మండల విద్యాధికారి వెంకటయ్య,పాఠశాల ప్రిన్సిపల్ కొండల్ రావు, ఉపాధ్యాయ సిబ్బందిని విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

రహదారిపై లారీ బోల్తా తప్పిన ప్రమాదం

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన పెను ప్రమాదం అతివేగం గా వస్తు అదుపుతప్పి లారీ బోల్తా పడటంతో పెను ప్రమాదం తప్పినట్లు ప్రయాణికులు తెలిపారు. హైదరాబాదు నుండి జడ్చర్ల వైపు వెళుతున్న లారీ అందులో చినిగిన గుడ్డలు ఉన్నాయి బోల్తాపడటంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

నవతెలంగాణ - మహమ్మదాబాద్

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని డీసీసీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని,చౌదర్పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు నమ్మ వద్దన్నారు.రేవంత్ రెడ్డి రాష్ట్రంలో, కేంద్రంలో రాహుల్ గాంధీ సంక్షేమంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. నిత్యం ప్రజల కోసం పాటుపడే గడ్డం రంజిత్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ లాల్, సుంకిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముకుందం,మాజీ ఉపసర్పంచ్ ఊరడి అశోక్,మండల కాంగ్రెస్ పార్టీ జర్నల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి,గుళ్ళ శివకుమార్,కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో రెయిన్ బో విజయదుందుభి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రెయిన్ బో ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించినట్లు ప్రిన్సిపాల్ మమత తెలిపారు. మానవ బింతు మహమ్మద్, సయ్యద్ మిస్బు ఉద్దీన్, అనిమిత్ ప్రీతం, మెతుకు శైలజ, అందే రోహిత్, ముసలి సాయి కాంత్ రెడ్డి, కె శ్రీనాథ్ రెడ్డి, ఆర్. పల్లవికా, ఫాతిమా పిదిర్, ఎం నక్షత్ర,, జి సాయి శ్రీ రెడ్డి, వి నందిని, బి వైష్ణవి మొదలగు 13 మంది విద్యార్థులు 10 పాయింట్లు సాధించి రెయిన్ బో ఉన్నత పాఠశాల కీర్తిని అందరికీ తెలియజేశారని వారు అన్నారు.9.8 జిపిఏ 9 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 5 మంది విద్యార్థులు, 9.5 జిపిఏ మంది విద్యార్థులు, 9.3 జిపిఏ 6 మంది విద్యార్థులు, 9.2 జిపిఏ 8 మంది విద్యార్థులు, 9.0 జిపిఏ 6 మంది విద్యార్థులు సాధించినట్లు వారు తెలిపారు. 8.0 జిపిఏ 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు వెల్లడించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అభినందించారు. జిల్లాలోని అతి తక్కువ మంది విద్యార్థులతో అత్యుత్తమ ఎక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలగా గుర్తింపు సాధించినట్లు వారు వెల్లడించారు.ఇదే స్ఫూర్తితో మా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులను ప్రోత్సహిస్తూ మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పదిలో మెరిసిన గురుకుల విద్యార్థి

నవ తెలంగాణ- హన్వాడ



పదవ తరగతి ఫలితాల్లో మండలం లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థి ఐశ్వర్య 10 శాతం మార్పులతో ఉత్తీర్ణత సాధించింది. అంతేగాక మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 9.7 9 6 తో పాటు మరి కొంతమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థి ఐశ్వర్య 10/10 ఉత్తీర్ణత సాధించడంతో ఎంపీపీ బాలరాజ్ అభినందించారు విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు

పదిఫలితాల్లో న్యూ రిసి విజయకేతనం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో జిల్లా కేంద్రంలోని న్యూ రిసి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగరవేశారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. 11 మంది విద్యార్థులు 10/10 జిపిఏ సాధించారని వారు తెలిపారు.9.8 జీపీఏ 9 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 19 మంది విద్యార్థులు, 9.5 జిపిఏ నుండి 9. జిపిఏ 82 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించింది. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఫలితాలు మరెన్నో సాధిస్తామని వారు తెలిపారు.

శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి : ఎస్పీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందిన వారు శేష జీవితం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. మంగళవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో పనిచేసి మంగళవారం పదవీ విరమణ పొందిన నలుగురు ఉద్యోగులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ, రెహమాన్, 1983 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 41 సంవత్సరాల సర్వీస్, వి.వేణు, 1984 లో బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల సర్వీస్, నగేష్ నాథ్, 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల సర్వీస్, నారాయణ రెడ్డి, 1991 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 33 సంవత్సరాల సర్వీస్ పోలీసు శాఖ లో అమూల్యమైన సేవలు అందించి ఈరోజు పదవి విరమణ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు చెప్పి పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డిసిఆర్‌బి, డీఎస్పీ, రమణారెడ్డి, ఏవో రుక్మిణి భాయ్, ఎస్పీ, సిసి రామ్ రెడ్డి మరియు జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



నేడే మేడే

- బిగిసిన పిడికిలి ఎగిసిన ఎర్రజెండా
- పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప
- మేడే స్ఫూర్తితో మోడీ పాలనకు చరమగీతం పాడుదాం



నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ కార్మిక లోకం నినదించిన రోజు. మే స్ఫూర్తితో మోడీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఊరు వాడ నినదించాల్సిన ఆవశ్యకత వచ్చింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మేడే సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమాలలో పలువురు నాయకులు మేడే ఉత్సవాల్లో పాల్గొన్నాలి.



నవతెలంగాణ మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

నేడు జరుపుకునే అంతర్జాతీయ కార్మిక దినోత్సవంనే 'మే డే అని అంటారు. అమెరికాలో ప్రపంచంలో ఒక్కో దేశంలో ఒకో కార్మిక దినంగా మేడేను జరుపుకుంటారు.. అనేక దేశాల్లో మే డేని సెలవు దినంగా ప్రభుత్వాలు ప్రకటించాయి. అయితే ఈ కార్మిక దినోత్సవం ఏ ఒక్క ప్రాంతానికో, దేశానికో, సంఘటనకో పరిమితం కాలేదు. శ్రమదోపిడిని నిరసిస్తూ ప్రపంచవ్యాప్త కార్మికుల్లో స్ఫూర్తిని రగిలించిన తొలి అడుగే 'మే డే ఈసారి జరుపుకోవడం చారిత్రాత్మకం. ముఖ్యంగా మతతత్వ భావజాలం వ్యాప్తి చెందుతూ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలన్న బీజేపీ విధానాలను మేడే సందర్భంగా మరోసారి ఎండ కట్టాలని పలు పార్టీలు పిలుపునిచ్చే అవకాశం ఉంది.

అలా మొదలయ్యింది..

19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం ఫలితంగా అమెరికా, ఐరోపాలలో లెక్కకుమించి భారీ పరిశ్రమలను ఏర్పాటయ్యాయి. అయితే ఈపరిశ్రమలలో గాలి, వెలుతురు ఉండేదికారు. అలాగే కనీస సౌకర్యాలు కూడా లేకుండా రోజుకు 16 నుంచి18 గంటల పాటు కార్మికులతో గొడ్డు చాకిరీ చేయించేవారు. ఇటువంటి యాజమాన్యల తీరును నిరసిస్తూ 1886లో చికాగోలోని హే మార్కెట్‌లో చోటు చేసుకున్న కార్మికుల నిరసన ప్రదర్శనే ఈ 'మే డే' పుట్టకకు నాందీ బీజం వేసింది.

ఉద్యమం సాగిందిలా..

1884లో రోజుకి 8 గంటల పనివేళలు మాత్రమే ఉండాలని కార్మికులు తొలిసారిగా ఆందోళన ప్రారం భించారు. రెండేళ్లలో అంటే 1886 నాటికి ఈ నిరసన తారా స్థాయికి చేరుకున్నది. కార్మికులంతా సమ్మె బాట పట్టారు. 1886 మే 1న 40 వేల మంది కార్మికులు సమ్మె మొదలు పెట్టారు. మే 3 నాటికి ఆందోళనకు దిగిన కార్మికుల సంఖ్య లక్షకు చేరుకుంది. సమ్మె ఉధృతం కావడం తో యాజమాన్యాలు పోలీసుల సాయం తీసుకుని, వారిని కార్మికులపైకి ఉసిగొల్పాయి. ఈ సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు కార్మికులు మరణిం చారు. ఫలితంగా అగస్ట్ స్పైస్, పార్సన్స్, క్లోరిన్ మోస్ట్ లూయిస్ లింగ్ అనే కార్మిక నేతల ఆధ్వర్యంలో ఒక పారిశ్రామిక సంస్థ ముందు భారీ ప్రదర్శన చేశారు.. శాంతియుతంగా జరుగుతున్న ఈ ప్రదర్శనపై మే 4న తిరిగి పోలీసులు కాల్పులు జరపడంతో 8 మంది మరణి ంచారు. 40 మంది గాయపడ్డారు.గాయపడిన వారిలో మరో ఏడుగురు చికిత్స పొందుతూ చనిపోయారు. అయితే ఈ కాల్పులకు కార్మిక నేతలే కారణమని వారిని అరెస్ట్ చేశారు. 1887లో వీరికి ఉరిశిక్ష అమలు చేశాయి. దీనిని వ్యతిరేకిస్తూ మరో కార్మిక నాయకుడు లూయిస్ లింగ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఉదంతాన్ని 'హే మార్కెట్ దారుణ హత్యాకాండ' గా చరిత్రకారులు వర్ణిస్తారు. చికాగోలో జరిగిన ఆందోళనకు ముందుగానే మనదేశంలోని కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్ లో 1862లో సమ్మె చేపట్టారు. 1923లో భారత్‌లో తొలిసారిగా 'మే డే' నిర్వహించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటంతో కార్మికవర్గాల్లో మరింత చైతన్యం వచ్చింది. అనంతరం ప్రతీయేటా 'మే డే'ను నిర్వహిస్తున్నారు. కాగా రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1ని సెలవు దినంగా తీర్మాని ంచారు.అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. పలు దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజు నుంచే అమల్లోకి వచ్చాయి.

ఉద్యమాల నుండి ఉద్యోగ విరమణ దాకా

- శివ కమార్ ది విలక్షణ జీవితం
- శేష జీవితం ఆయురారోగ్యాలతో జీవించాలి
- ప్రజా కవి గోరటి వెంకన్న



నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉద్యమాల నుంచి ఉద్యోగ విరమణ దాకా అభ్యుదయ భావాలు కలిగిన శివకుమార్ జీవితం విలక్షణమైనది ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సంపూర్ణంగా జీవించాలని ప్రజల కవి గోరటి వెంకన్న ఆకాంక్షించారు. మంగళ వారం మహిళా డిగ్రీ కళాశాల మహబూబ్నగర్లో జరిగిన ఉద్యోగ విరమణ సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పంచభూతాలు ఎలాంటి ప్రయో జనాన్ని ఆశించకుండా సమాజానికి ఎలా తోడ్పడ్తాయో శివకుమార్ జీవితం లోతుగా పరిశీలిస్తే మనకు తెలుస్తుందన్నారు. ఉన్నత వ్యక్తిత్వం సహాయ గుణం వామపక్ష భావజాలం ఆయనకు పుణికి పుచ్చుకున్నా యని గుర్తు చేశారు. ముఖ్యంగా అచ్చంపేట నియోజకవర్గం కొండనాగుల ప్రాం తంలో వామపక్ష విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయడం లో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పట్లో మతతత్వ ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ మూకలు ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడులు చేస్తుంటే వారిని కాపాడిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. ఉద్యోగం చేస్తున్న సమయంలో నిబద్ధతగా పనిచే యడం తోటి సిబ్బంది పట్ల ఆయన చూపిన గౌరవం మనకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో కొండనాగుల ప్రిన్సిపాల్ రామచంద్రం, ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య వహీద్‌ఖాన్ కళాశాల అధ్యాపకులు అమీనా ముంతాజ్, విజయలక్ష్మి పుష్పలత, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు జిల్లా నాయకులు ఖిల్లా గోపాల్ ,కురుమూర్తి, నాయకులు కిష్టయ్య, విద్యార్థి నాయకులు ప్రశాంత్, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



రెండు ఎంపీల గెలుపుతో జిల్లా అభివృద్ధి వేగవంతం

- కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సీఎం రేవంత్ రెడ్డి మన జిల్లా బిడ్డ అని, రెండు కాంగ్రెస్ ఎంపీల గెలుపుతో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా అంతమొందించారని అన్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ గల్లీలో లేదు, ఢిల్లీలో లేదన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలను మరిచిందన్నారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నాయకుల తీరుతో ఆ పార్టీ రాష్ట్రంలో ఎదగడం లేదన్నారు. ఇతర పార్టీల వాళ్లకు బిజెపి పార్టీ ఎంపీలుగా నిలబెట్టిందన్నారు. యువకుడు, విద్యా వంతుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశిచంద్ రెడ్డి గెలుపు మనకు ఎంతో అవసర మన్నారు.ఎంపీగా గెలిస్తే ఆయన జిల్లాకు అధికంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయాలకు భక్తితో ముడి పెట్టవద్దని అన్నారు. నేను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినా గతంలో నేను ఎమ్మెల్యేగా నిలబడినప్పుడు నాకోసం పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని తెలిపారు. ఆ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యువకులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మేము అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో మహబూబ్నగర్ నుంచి వంశీచంద్ రెడ్డిని, నాగర్ కర్నూల్ నుంచి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ పాల్గొన్నారు.

పదిలోనూ... బాలికలదే పైచేయ్యి

- నారాయణపేటలో 93.13 శాతం
- గద్వాల జోగులాంబ అత్యల్పంగా 81.38 శాతం
- ప్రమాణాలు పడిపోతున్న అధికారులు
- గతం కంటే పడిపోయిన ఉత్తీర్ణత శాతం
- విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదం పెరగాలి
- మహబూబ్‌నగర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పది తరగతి పరీక్షా ఫలితాలలోనూ.. బాలికలదే పై చెయ్యి అయ్యింది.ఇంటర్ పరీక్షలలోనూ.. వీరే విజయ ప్రభంజనం సృష్టించారు. నారాయణపేట జిల్లా మొదటి వరుసలో నిలవగా జోగులాంబ గద్వాల చివరి స్థానానికి పరిమితమైయ్యింది. గత ఏడాదితో పోల్చితే ఈసారి పది ఇంటర్ రెండింటిలోనూ.. ఫలితాల శాతం పడిపోయింది. ఏటా విద్యాప్రమాణాలు పడిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విద్యార్థి సంఘాలు నాయకులు కొరారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పదో తరగతి పరీక్షల పలితాలు విద్యార్థులను ఒత్తడికి గురిచేశాయి. గతం కంటే ఈసారి 1.5 శాతం ఉత్తీర్ణత పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 10507 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా బాలురు 90.21 శాతం బాలికలు 92.91 శాతం ఉత్తీర్ణులయ్యారు.వనపర్తిలో బాలురు 84.02 బాలికలు 89.93 శాతం పాసయ్యారు. మొత్తం 6688 మంది విద్యార్థులకు గాను 5988 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.గద్వాలలో 8839 మంది పరీక్షలు రాయగా 7175 మంది పాసయ్యారు.బాలురు 3512 మంది బాలికలు



3663 మంది ఉత్తీర్ణత సాధించారు. నారాయణపేటలో 8509 మంది బాలరు 4057 మంది బాలికలు పరీక్షలు రాశారు.7655 మంది పరీక్షలు రాయగా బాలురు 3274 మంది బాలికలు 3855 మంది 7129 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.90.99 బాలురు 93.13 బాలికలు పాసయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం విద్యార్థులు 12673 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో బాలురు 6416 మంది బాలికలు 6257 మంది పరీక్షలు రాశారు. అందులో బాలురు 5604 మంది బాలికలు 5734 మంది పాసయ్యారు. మొత్తం 11338 మంది పాసయ్యి 89.47 శాతం సాధించారు. ఉమ్మడి జిల్లాలో పది ఉత్తీర్ణత పరిలిస్తే.. బాలికలే పై చేయ్యి సాధించారు. గత ఏడాది కంటే ఈసారి ఉత్తీర్ణత శాతం తగ్గడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సైత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో జాగ్రతలు తీసుకోక పోవడం వల్ల ఈపరిస్థితులు ఏర్పడ్డాయనే విమర్శలు వస్తున్నాయి.

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదం పెంచాలి

విద్యార్థులకు బోదనతో సరిపోదు. వారికి శాస్త్రీయ దృక్పదం పెంచాలి. విద్యాసంవత్సరం మొదటనే కొన్ని మౌలిక చర్యలు తీసుకోవాలి. పాఠశాలలో విద్యార్థులకు బోధన వాతావరణం ఉండాలి. ముఖ్యంగా మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి.పుస్తకాల పంపీణీతో పాటు బోధన సిబ్బందిని సరిపడా ఏర్పాటు చేయాలి అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయి.

కె ప్రశాంత్,
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

పదిలో లుంబిని జయకేతనం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ప్రమాణ బద్ధమైన పద్ధతులకు,గుణాత్మకవిద్యకు , ఆలవాలమైన ' లుంబిని ' విద్యార్థులు పది పరీక్షలో విజయకేతనం ఎగుర వేసినట్టు డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో లుంబిని విద్యార్థులు అభినాశ్, బిందుజ, 9.8 గ్రేడు సాధించగా , నిస్సీ, శ్రీ హన్సిక , వర్షిణి మరియు విశాల్ 9.7 గ్రేడులు సాధించారు . పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల , కరస్పాండెంట్ శ్రీమతి జి.సంయుక్త రాయ్, ప్రిన్సిపాల్ శ్వేత సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సారా మరియం , పాఠశాల అధ్యాపక బృందం విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

మేడే ను జయప్రదం చేయండి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కార్మికులు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో 138 వ మే డే సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్న, ప్లంబర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ముక్తార్ ఖాన్, టైల్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మహేష్ లు మాట్లాడుతూ 138 మేడే మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా పతావిష్కరణలు చేసి సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని .మేడే విశిష్టతను కార్మిక వర్గానికి వివరించాలని. కార్మిక లోకానికి వారు పిలుపునిచ్చారు.ఇందులో వడన్న, కృష్ణయ్య, విజయ్, విద్యారాణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ -హన్వాడ

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలని మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని సర్లోనిపల్లి దొర్రి తాండ సలోని పల్లి, యారోన్ పల్లి, మాదారం ,నాగంబాయ్ తండా గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్తు కోసం మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని అన్నారు అందుకోసం ఆయనకు అండగా నిలవాలన్నారు. ఢిల్లీలో కూడా బలం కూడా మన బలం ఏంటో నిరూపించుకోవడం ఎన్నికల సమయం కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. గత పది సంవత్సరాలుగా మన తెలంగాణ రాష్ట్ర ప్రజలను గారడి మాటలతో కేసిఆర్ మోసం చేశారని రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి ఏడాది ఇస్తానని చెప్పి ద్రోహం చేసిన మోడీ ఒకటేనన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో తెలంగాణ ఇప్పుడు బిక్షంగా ఉందనిన్నారు. అన్ని వర్గాల ప్రజల సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలోమారేపల్లి సురేందర్‌రెడ్డి ,సురేందర్ రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.



పది లో 86.93 ఉత్తీర్ణత



నవతెలంగాణ- వనపర్తి
పదవ తరగతిలో వనపర్తి జిల్లా నుండి 86.93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు నేడొక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రాష్ట్ర విద్యా శాఖ ద్వారా వెలువరించిన 10వ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లా విద్యార్థులు 86.93 శాతం ఉత్తీర్ణత సాధించారని ఇది గత సంవత్సరం కంటే 5 శాతం ఎక్కువ అని తెలిపారు. జిల్లా నుండి 6888 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షకు హాజరు అవ్వగా 5988 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వనపర్తి జిల్లాలోని టీసీ. సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుకుంటూ పరీక్షలు రాసిన 297 మందికి 297 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో అమ్మాయిలు 3397 మంది ఉత్తీర్ణత సాధించగా 2591 మంది అబ్బాయిలు పాసయ్యారు. వనపర్తి జిల్లాలోని కే.జి.బి.లో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

పది ఫలితాల్లో...రేడియంట్ సంచలనం



నవతెలంగాణ- వనపర్తి
మంగళవారం ప్రకటించిన 2024 పదవ తరగతి ఫలితాల్లో తిరుమలయగుట్ట సమీపంలోని రేడియంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల కు చెందిన సంజన శ్రీ 10/10 జిపిఏ సాధించి వనపర్తి జిల్లా టౌన్ టాపర్ గా నిలిచారు. 9.5 వెన్నెల, 9.5 కె.సంతోష్,9.3 బాంధవి, 9.3 మౌనిక,9.2 ఆంజనేయులు, 9.2 నంద˘కుమార్, 9.0 అనిస్ బేగం, నందీశ్వర్ 9.0 మరియు 35 మంది పైగా విద్యార్థులు 9.0 పై గా జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం జీ.కౌసల్య, ప్రిన్సిపల్ షణ్ముఖి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

సామ్రాజ్యలక్ష్మికి ఘన సన్మానం

నవతెలంగాణ- ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంలో మంగళవారం సాయితిరుమల ఫంక్షన్ హాల్ నందు ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సామ్రాజ్యలక్ష్మి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, డాక్టర్ శరత్, ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్, మరియు ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దళితవాడలో ఎమ్మెల్యే మెగా రెడ్డి మార్నింగ్ వాక్

- స్టేట్ ఎనిమిదవ ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ వనపర్తి రూరల్
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు దళితవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన రాకను పలువురు మహిళలు నుదుటన తిలకం దిద్ది ఆరాధన ఇచ్చి స్వాగతం పలికారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గత అద్భుత కాంగ్రెస్ హయాంలో రేషన్ షాపులలో 9 రకాల సరుకులు ఇచ్చేవారన్నారు. బిఆర్ఎస్ వచ్చిన తర్వాత కేవలం లావు బియ్యం సన్న బియ్యం మాత్రమే ఇచ్చారని బీదలను మోసం చేసిన ఇలాంటి ప్రభుత్వాలు మీ దగ్గరికి వస్తున్నారని వారిని నమ్మవద్దని ఎమ్మెల్యే అన్నారు. 21వ వార్డులో జాగృతి జూనియర్ కళాశాలలో చదువుతున్న భవ్య శ్రీ రాష్ట్ర ఎనిమిదవ ర్యాంకు సాధించిన విద్యార్థిని మేఘారెడ్డి ఘనంగా సన్మానించారు. ఉన్నత శిఖరాలను అధిరోహించి అనుకున్న లక్ష్యాలను సాధించి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఏ అవసరం ఉన్న నీకు అండగా నేనున్నానంటూ ఆయన వారికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ ,కోఆప్షన్ నెంబర్స్ మాజీ కౌన్సిలర్స్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ,తదితరులు ఉన్నారు.

వంశీని గెలిపించి పార్లమెంటుకు పంపుదాం

- వడ్డే కృష్ణ,ఉప్పరి వెంకటన్న

నవతెలంగాణ - మదనాపురం
మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపుదామని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,గ్రామ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న అన్నారు. మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో మంగళవారం నాడు ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడారు.తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలను అమలు పరచి అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. బిఆర్ఎస్,బిజేపి ఒక్కటేనని వాటిని నమ్మవద్దని గుర్తు చేశారు.కార్యక్రమంలో నాయకులు రాజవర్ధన్ రెడ్డి,నారాయణ, నరేష్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడే

నవతెలంగాణ మదనాపురం
శ్రామికుల పోరాటాలు మరువలేనివని సీపీఐఎం మండల కార్యదర్శి వెంకట్రాములు,మండల నాయకులు, అజ్జకోలు వార్డ్ సభ్యులు కోటకొండ చెన్నయ్య తెలిపారు.నేడు మేడేను ఉద్దేశించి కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.వెట్టిచాకిరి చేస్తూ అలుపెరగకుండా నిరంతరం శ్రమిస్తూ కార్మికులు ఎన్నో పోరాటాలతో రక్తాన్ని చిందించి హక్కులను సాధించారని వెల్లడించారు.అనంతరం మండల కార్మికులను కొనియాడారు.

అమరచింత మండల టాపరుగా తస్లీమా.

అమరచింత: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాల్లో అమరచింత పట్టణానికి చెందిన తస్లీమా మండల టాపర్ గా ఉత్తీర్ణత సాధించిందని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాం తెలిపారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 113 విద్యార్థులు పదోవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రధాన ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో 80 శాతం పాసయ్యారని తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని తస్లీమాకు 9.5 జిపిఏ సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చి మండల టాపరుగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూరు
ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లంపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం పార్లమెంటు ఎన్నికల ఫ్లైయింగ్ స్కాట్ బృందం జయచంద్ర రెడ్డి, రాములు, ఎండి పాషా, రమేష్, మొదలగు టీం సభ్యులు మోట్లపల్లి గ్రామం నందు మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి తన కిరాణా షాప్ లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయగా 24 కింగ్ ఫ్రెషర్ బీర్ బాటిల్లు లభించినట్లు వారు పేర్కొన్నారు. ఇటీ లభించిన బీరుబాటిళ్లను ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫ్లయింగ్ స్కార్డు బృందం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మద్యాన్ని అప్పజెప్పినట్లు, వీటి మద్యం విలువ 3900 గా ఉన్నట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.

పది ఫలితాల్లో 85,43 ఉత్తీర్ణత

నవతెలంగాణ పానగల్
ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో పానగల్ మండలం85,43 శాతం ఉత్తర్ణిత సాధించినట్లు పానగల్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలో 10 ఉన్నంత పాఠశాల లు ఒక కస్తూర్బా విద్య నిలయం లో కలిసి మొత్తం 357 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు కాగా వారిలో 305 మంది ఉత్తర్ణిత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. పాన్గల్ బాలుర ఉన్నంత పాఠశాల లో తెలుగు మీడియం 34 మందికి 26 మంది విద్యార్థులతో ఉత్తీర్ణిత, కేతేపల్లి ఉన్నంత పాఠశాలలో తెలుగు మీడియం 16 మంది కి 13 మంది ఉత్తీర్ణిత, ఇంగ్లీష్ మీడియం లో 28 మందికి 26 మంది ఉత్తర్నిత, రేమద్దుల ఉన్నంత పాఠశాలలో 41 మందికి 30 మంది ఉత్తీర్ణత, షాగాపూర్ పాఠశాలలో 16 మందికి 14 మంది ఉత్తర్ణంత, మాందాపురం ఉనంత తెలుగు మీడియం పాఠశాలలో 17 మంది కి 15 మంది ఉత్తీర్ణత, ఇంగ్లీష్ మీడి యంలో 15 మందికి 15 మంది ఉత్తీర్ణత, బుసిరెడ్డిపల్లి ఉన్నత పాఠ శాలలో 29 మంది 24 మంది ఉత్తీర్ణత చిక్కేపల్లి ఉన్నత పాఠశాలలో09 మందికి,07 ఉత్తీర్ణత , కదిరేప్పాడు ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలలో06 మందికి03 ఉత్తీర్ణత, చింతకుంట ఉన్నత పాఠశాలలో 35 మందికి 29 మంది ఉత్తర్ణిత, కస్తూరబా విద్యనులయంలో ఉందని విద్యార్థికి9,5 జిపిఏ అందాపురం ఉన్నంత పాఠశాలలో విద్యార్థికి జ సు వత్95 జీపిఏ, పాన్గల్ బాలులో ఉన్నత పాఠశాల విద్యార్థిని చైతన్య9,0 జీపీలతో మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు మండలంలో 100% శాతం ఉతిరిత ఏ ఒక పాఠశాల కూడా సాధించకపోవడంతో పాటు గతంలో కన్నా ఉతిరింత శాతం తగ్గింది,

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

నవ తెలంగాణ- వీపనగండ్ల
మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజు ఉమ్మడి మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, డాక్టర్ రాజశేఖర్, ఆప్త లామిక్ డాక్టర్ 37 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 24 మందికి ఆపరేషన్ చేయడానికి గుర్తించడం జరిగిందన్నారు. వారిని ఆపరేషన్ కోసం రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధరలకు అనుగుణంగా ఉపాధి కూలి పెంచాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు



నవతెలంగాణ వీపనగండ్ల.
పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు కూలి పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బ్బందం మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించి 18 సంవత్సరాల అవుతున్న కేంద్ర ప్రభుత్వాలు మారుతున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీ రేట్లు పెంచడం లేదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం 28 రూపాయలు పెంచి కూలి రేట్లు పెంచామని గొప్పలు చెప్పుకుంటుందన్నారు.. కూలీలు ఉపయోగించే నిత్యవసర సరుకులు మూడు రెట్లు పెంచింది అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి పెంచితే 652 రూపాయలు అవుతుందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం కేవలం 272 నుంచి 300 రూపాయలు మాత్రమే పెంచి అది కూడా కొలత లకు ముడి పెట్టడం జరుగుతుందన్నారు. దీంతో రోజు కూలి 200 రూపాయలు లోపు మాత్రమే వస్తుందన్నారు. వర్షాలు లేక నేల గట్టిగా ఉండడం వల్ల భూమి తెగడం లేదన్నారు. కొలతలకు నిమిత్తం లేకుండా రోజు కూలి 600 రూపాయలు, పనిముట్లకు రోజుకు 20 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.45 డిగ్రీల వేసవిలో కూడా పనులు చేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్సు పునరుద్ధించాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాల బారిన పడి గాయాలు అయితే ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు . గాయపడిన కూలీలకు 50 వేల రూపాయలు, చనిపోయిన కూలీలకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గ్రామ ఎంపీటీసీ సూర్యవంశం, ఈశ్వరమ్మ వెంకటస్వామి సొంతంగా కొనుగోలు చేసి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులకు వెళ్లే కూలీలు ఉదయం పనులకు వెళ్లి పనులు ముగించుకుని వెళ్లాలని కోరారు. ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. ప్రజలు, తమ పొలాల పనులు చేసుకోవడానికి మధ్యాహ్నం పూట బయట కు వెళ్ళవద్దని అవసరమైతే ఉదయం, సాయంత్రం బయటికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎస్, రాంబాబు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు ఎమ్మెల్యే ప్రచారం



నవ తెలంగాణ- వనపర్తి
వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రచారంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 18 వ వార్డు జమ్మి చెట్టు 21 వ వార్డు హరిజనవాడ కర్రెమ్మ గుడి మీదగా మంగళవారం 5 వ రోజు మార్నింగ్ వాక్ లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గడప గడప కు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు ప్రచారం చేస్తుంటే మహిళలు నుదుటున తిలకం దిద్ది హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యమే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు పెద్దపీట వేయడంతో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రేషన్ షాపుల్లో తొమ్మిది సరుకులు ఇచ్చామన్నారు. సన్న బియ్యం, కందిపప్పు, కిరోసిన్, చింతపండు, గోధుమపిండి, మంచి నూనె, చక్కెర, గోధుమలు, మినపప్పు ఇచ్చామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక సన్న బియ్యం మాత్రం ఇచ్చారన్నారు. కావున బిజెపి బీఆర్ఎస్ పార్టీలు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి పేద కుటుంబాలకు కూడా ఏం చేయలేదన్నారు. కావున ప్రజలారా మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయని, మీ ఇండ్ల దగ్గరికి బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పడానికి వస్తున్నారని, జాగ్రత్తగా ఉండి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పజెపాలని సూచించారు. వేసవి కాలం ఎక్కువగా అంబరిని తీసుకోవాలి కార్యకర్త ఇంటికి వెళ్ళిన సందర్భంలో ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలు అంబలి తాగారు. ఈ మార్నింగ్ వాక్ లో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త వనపర్తి పట్టణ అధ్యక్షులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ మాజీ కౌన్సిలర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ, మత్స్యకార, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగు కవిత్వాన్ని రక్షించిన శ్రీశ్రీ

- ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్
- ఘనంగా శ్రీ శ్రీ 114వ జయంతి

నవ తెలంగాణ- వనపర్తి
మానవుడే నా సందేశం మనుష్యుడే నా సంగీతం అని ఎలుగెత్తి చాటిన మహాకవి శ్రీ శ్రీ తెలుగు కవిత్వాన్ని ఖండించి దీవించి ఊగించి శాసించి రక్షించిన మహాకవి శ్రీశ్రీ అని ప్రజావాగ్యకరుడు రాజా రామ్ ప్రకాష్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల లో అభ్యుదయ కవితా వైతాళికుడు విప్లవ కవిత చోదకుడు శ్రీశ్రీ 114 జయంతి ని టీజేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ తెలుగు కవిత్వాన్ని మరో మలుపు తిప్పిన మహాకవి శ్రీశ్రీ అన్నారు. మహాప్రస్థానం 1950లో పుస్తక రూపం ధరించిందన్నారు. 1955 లో అభ్యుదయ రచయితల సంఘానికి అధ్యక్షుడయ్యారన్నారు. ఆయన సాహితీ సృష్టి కావ్యానికి 1966లో సోవియట్ భూమి నెహ్రూ అవార్డు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 79 శ్రీ రాజా లక్ష్మీ ఫౌండేషన్ వారి మొదటి అవార్డు దక్కించుకున్న మహాకవి శ్రీశ్రీ అని గుర్తు చేశారు. తెలుగు సాహిత్యాన్ని శాసించిన శ్రీశ్రీ దోపిడీపై పోరాడాలని పీడిత ప్రజల వెన్నుతట్టి తన కవిత్వంతో దిశానిర్దేశం చేసిన మహాప్రస్థానం తెలుగు సాహిత్యంలో ఒక విప్లవాన్ని సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో కవిపండితుడు భూరోజు గిరిరాజా చారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, జిల్లాఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధ నాగరాజు, బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు కావలి బాలస్వామి నాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తగవుల వెంకటస్వామి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సత్యనా రాయణచారి, మురళీధర్ చారి, వెంకటేశ్వరచారి, ముదిరాజ్ సంఘం నాయ కులు యాతం లక్ష్మయ్య, బాలస్వామి, మహిళా సంఘం నాయకురాలు రమణమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

పదిలో విశ్వ భారతి విజయకేతనం

నవతెలంగాణ- ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంలో మంగళవారం వెలుబడిన పదవ తరగతి పరీక్షలో ఆత్మకూరు పట్టణంలోని విశ్వభారత హై స్కూల్ విజయకేతనం ఎగరవేసింది. పాఠశాలకు చెందిన కే అక్షయ, పదికి పది పాయింట్లు తెచ్చుకొని మొదటి స్థానం సంపాదించింది.అందుకు పాఠశాల యాజమాన్యం అక్షయ అభినందించారు . ఐటి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య, కరస్పాండెంట్ బాలరాజు ,ఉపాధ్యాయ బృందం సఫాయత్, రఘు, తదితరులు పాల్గొన్నారు. శ్రీవారిలో మెరిసిన ఆణిముత్యాలులి.. పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్ నందు 82 మంది పదవ తరగతి విద్యార్థులకు 100% ఉత్తీర్ణత సాధించింది, అందులో మనోహర్ 9.8 సాధించి పాఠశాల ప్రథమ స్థానాన్ని సంపాదించారు. అందుకు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

పదిలో గురుకుల విద్యార్థి మండల టాపర్

నవతెలంగాణ- మదనాపురం
మదనాపురం మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులు మంగళవారం నాడు వెలువడిన పదవ తరగతి ఫలితాలలో మండల టాపర్ గా నిలిచారు.గురుకుల పాఠశాల,కేజీబీవి తో పాటు మదనాపురం,అజ్జకోలు,దుప్పల్లి,కొన్నూర్ గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.అయితే 9.2 ఉత్తీర్ణతతో గురుకుల పదవతరగతి విద్యార్థి అనిల్ కుమార్ ముందజలో ఉండి మండలంలో మొదటి విజేతగా నిలిచారు.మొత్తం మండలంలోని ఆరు పాఠశాలల నుండి పరీక్షలు రాసిన 280 మంది విద్యార్థులలో 225 విద్యార్థులు పాస్ అవ్వగా,55మంది ఫెయిల్ అయినట్లు ఆయా పాఠశాలల ఉపాద్యాయ సిబ్బంది తెలిపారు.మండలం మొత్తం 80శాతం ఉత్తీర్ణత సాధించారు.

కాంగ్రెస్ ను పార్లమెంటు ఎన్నికల్లో ఓడించండి

- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ పెబ్బేరు
మతతత్వంతో ఓట్లు పొందాలని చూస్తున్న బిజెపిని, ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని మాజీ మంత్రి టిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పెబ్బేరు పురపాలక కేంద్రం క్యాంపు కాలనీలోని క్రీడా మైదానంలో మార్నింగ్ వాక్ నిర్వహించి వాకర్సుతో, పట్టణంలోని పలు వార్డుల ప్రజలతో, కూరగా యలు, పండ్ల వ్యాపారులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు వచ్చాయి అంటే మతాన్ని ముందుకు తీసుకొచ్చి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్న బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరుగ్యారెంటీలు అని మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని ఓడించి బుద్ధి చెప్పాలని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేశామని చేసిన అభివృద్ధి కళ్ళముందే ఉందని దాన్ని చూసి నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రి స్వామి, కౌన్సిలర్లు పార్వతి మహేందర్, సుమతి ఎల్లయ్య, ఎల్లారెడ్డి, రామకృష్ణ, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, దిలీప్ కుమార్ రెడ్డి, వనం రాములు, సర్పంచ్ గోవింద నాయుడు, నాయకులు పెద్దింటి వెంకటేష్, వేణు యాదవ్, సహదేవుడు, బసవరాజ్, శాంతన్న, వేణు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి చేరికలు

వనపర్తి : వనపర్తి జిల్లా గోపాలపేట మండలం తాడిపత్రి, నర్సింగాయి పల్లి గ్రామాల నుండి జోగు శాంతన్న అనుచర గణం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేరికల కమిటీ చైర్మన్ జగ్గా రెడ్డి సమక్షంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో 130 మంది పైగా టిఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్ లోకి నాయకులు, కార్యకర్తలు మంగళవారం చేరారు. అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసే పథకాలు, అభివృద్ధి పట్ల ఆకర్శితులై కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నారన్నారు. భవిష్యత్తులో ఇంకా చాలామంది చేరాబోతున్నారని ఆయన చెప్పారు. పార్లమెంట్ ఎలక్షన్ లో తెలంగాణ రాష్ట్ర లో అత్యధిక సీట్లను గెలవబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట మండల అధ్యక్షులు గణేష్ గౌడ్, బి కృష్ణ, కౌన్సిలర్ పద్మ పరుశురాం, నరసింహ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నీటిని పొదుపుగా వాడుకోవాలి

- మిషన్ భగీరథ ఈ ఈ మెగా రెడ్డి

నవతెలంగాణ- వీపనగండ్ల
గోపాల్ దీన్నే రిజర్వాయర్లో నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ మెగా రెడ్డి, డిపిఓ అన్నారు మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో గోపాల్ దిన్నె రిజర్వాయర్ ఆయకట్టు గ్రామాల రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలంలో గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ఆయకట్టు రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ వరలక్ష్మి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, విద్యుత్ శాఖ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరు

అమరచింత: పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ఈరోజు ఆవారా మంగళవారం కాంగ్రెస్ పార్టీ అమరచింత మండలంలో విస్తృతంగా ప్రచారాన్ని కొనసాగించారు."హార్ గావ్, ఏక్ గంటే"కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా గ్రామాలను పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. మండల పరిధిలోని నాగల్ కడుమూరు, పామిరెడ్డిపల్లి, కొంకనివానిపల్లి, సింగంపేట, మస్తీపూర్, చంద్రఘడ్ పలు గ్రామాలలో ఉదయం నుంచి రాత్రి దాకా ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఒక గంట సేపు ఓటర్లతో ఎన్నికల ప్రచారం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల ను ప్రజలకు అందేటట్లు చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీ చందు రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు. ప్రతి గ్రామంలో ఒక గంట సేపు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎన్నిక ప్రచారాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబు ఖాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అమరచింత విజేత హై స్కూల్ ప్రభంజనం

అమరచింత: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాల్లో అమరచింత మండల కేంద్రంలోని విజేత హై స్కూల్ విద్యార్థులు 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ జాలిగి లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు చెందిన 29 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 29 విద్యార్థులు పాసయ్యారని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడంలో పాటు ఇద్దరు విద్యార్థినీలు 9.8 సి జి పి ఏ సాధిం చారని తెలిపారు. పాఠశాలకు చెందిన నూజహత్, ప్రణవి చందన లు 9.8 సిజిపి ఏ సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చారని హర్షం వ్యక్తం చేశారు.పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఆవిద్యార్థినిలకు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీ

వీపనగండ్ల :నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరు కావడం తో మండలంలోని పుల్గర్ చర్ల గ్రామం నుంచి మంగళవారం సాయంత్రం పార్టీ కార్యకర్తలు , నాయకులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి వీపనగండ్లకు తరలి వెళ్లారు

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఆత్మకూరు : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హర్ ఘర్-ఏక్ గంట కార్యక్రమానికి మరియు పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నేడు బుధవారం ఆత్మకూరు మండలంలో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బుధవారం ఉదయం.రేచింతల. వీరరాఘుపురం. తూంపల్లి. కత్తేపల్లి, ఆరేపల్లి, తిప్పడంపల్లి, దేవరపల్లి మధ్యాహ్న భోజనం దేవరపల్లి గ్రామంలోమేడేపల్లి.,మోట్లంపల్లి. గుంటిపల్లి, జూరాల, గోపాన్ పేటతండాలు, గోపన్ పేట, బాలాకిష్టాపూర్, పిన్నంచర్ల, మూల మల్ల, గ్రామాలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్ మహిళ కాంగ్రెస్, సేవదళ్ నాయకులు, పాల్గొనగలరనీ వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గంధం బాలరాజు మరణం టిఆర్ఎస్ కు తీరని లోటు

వనపర్తి :వనపర్తి పట్టణం హరిజనవాడ 21వ వార్డు కు చెందిన టిఆర్ఎస్ పార్టీ వార్డు కార్యదర్శి గంధం బాలరాజు మరణం పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గంధం బాలరాజు మరణ వార్త తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బాలరాజు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి , కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీకి పనిచేసిన ప్రతి కార్యకర్తను పేరుపేరున గుర్తించుకుంటామని ఆయన తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, బిఆర్ఎస్ పార్టీ ఆ వార్డు ఇంచార్జి గంధం విజయకుమార్,21వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి, తిరుపతయ్య, ఫజల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాము,ఈరపోగు మన్యం పాల్గొన్నారు.

పది పరీక్షలో మండల టాపర్లు వీరే

వీపనగండ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో బత్తుల, చరణ్ 9.5, అదేవిధంగా తుంకుంట జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం సాయి తేజ 9.5, మొదటి స్థానంలో మండల టాపర్లుగా రావడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో అక్కల , అఖిల 9.3 ద్వితీయ స్థానం రావడం జరిగింది. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 95% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. తెలుగు మీడియంలో కస్తూర్బా గాంధీ విద్యార్థినిలు భూమిక 9.5, తులసి 9.5, మండల టాపర్లుగా భానుమతి 9.2, దేవకి 9.2 మండల ద్వితీయ స్థానం రావడం జరిగిందని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 43 మంది విద్యార్థినిలకుగాను 41 విద్యార్థినిలు పాస్ కావడం జరిగింది.ఇద్దరు ఫెయిల్ కావడం జరిగిందని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గోపాల్ మృతి

బాలానగర్ : రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన వనపర్తి గోపాల్ మంగళవారం ఉదయం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.రోడ్డు దాటుతున్న ఆయన్ను ఒక కారు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి గోపాల్ ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరగగానే అక్కడున్న కొందరు తన కుమారుడు వనపర్తి సురేందర్ కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అంబులెన్స్ లో చికిత్సకై మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు తెలిసింది. ఈ విషయమై మృతుడి కుమారుడు వనపర్తి సురేందర్ ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.



బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

- కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు

కందనూలు : దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీని దానితో రూపాయి కారి ఒప్పందంతో అంట కాగుతున్న బీఆర్ఎస్‌ను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముద్రించిన బీజేపీ బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్ లేటును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అవలంబిస్తున్న విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యలను పక్కకు పెడుతూ మతాన్ని కులా న్ని ముందుకు తీసుకొస్తూ ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తున్న పరిస్థితి ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నదని రిజర్వేషన్లను రద్దు చేసే ప్రక్రియ తీసుకొస్తున్నదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కే.గీత, జిల్లా నాయకులు అశోక్, కాశన్న, రామయ్య పాల్గొన్నారు.

మండల టాపర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



బిజినేపల్లి : మంగళవారం వెలువడిన పది ఫలితాల్లో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెం విద్యార్థులు 89శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మాధ్యమం లో గుడ్లనర్వకు చెందిన విజయలక్ష్మి అనే విద్యార్థిని 9.7 జీపీఏ సాధించి మండల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానం సాధించారు. ఆంగ్ల మాధ్యమంలో రాంచరణ్ అనే విద్యార్థి 9.3 జీపీఏ సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓ భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అభినందించారు.

పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల హవా

బిజినేపల్లి : మండలంలోని (12) ప్రభుత్వ ఉన్నత, (2) రెసిడెన్షియల్, (1) ఎయిడెడ్, (7) ప్రవేట్ పాఠశాలల నుండి 665మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, 583మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 88శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 82శాతం, రెసిడెన్షియల్ పాఠశాలలు 96శాతం, ఎయిడెడ్ పాఠశాల 89శాతం, ప్రైవేట్ పాఠశాలలు 95 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో జడ్పీహెచ్ఎస్ పాలెం పాఠశాల నుండి ఏ.విజయలక్ష్మి 9.7 జీపీఏ, జడ్పీహెచ్ ఎస్ గంగారం నుండి ఏ.స్వాతి 9.5 జీపీఏ సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను, మండల స్థాయిలో పాఠశాల స్థాయిలో మొదటి ద్వితీయ జీపీఏ సాధించిన విద్యార్థులను ఎంఈఓ భాస్కర్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

ఉప్పునుంతలలో వందశాతం ఉత్తీర్ణత



ఉప్పునుంతల : మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలో ఉన్న 6స్కూల్స్‌కు చెందిన 239 మందికి గాను 239 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. జడ్పీహెచ్ఎస్ ఉప్పునుంతల 56 మంది విద్యార్థులు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల 48, జడ్పీహెచ్ఎస్ కంసానిపల్లి 18, జడ్పీహెచ్ఎస్ పెనిమిల్ల 21, జడ్పీహెచ్ఎస్ వెల్టూర్ 23, మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 73 మంది విద్యార్థులు 9.0 పైనే 100కు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి త్రిష 10.0 అదే విదంగా జడ్పీహెచ్ఎస్ ఉప్పునుంతల పాఠశాలకు చెందిన సమీరా 9.8 తో మండల టాపర్లుగా రికార్డు సృష్టించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల ప్రజలు అభినందించారు.

పది ఫలితాలలో 94శాతం ఉత్తీర్ణత : ఎంఈఓ



తెలకపల్లి : పదో తరగతి 2024 పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మండలంలోని మొత్తం 724మంది విద్యార్థులు హాజరు కాగా 682మంది విద్యార్థులు మొత్తం 94శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి ఎస్.చంద్రుడు నాయక్ మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లాల్‌కుమార్, ఉదయ్ కిరణ్ అనే ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ పాయింట్లు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా తెలకపల్లి శాంతి నికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన జీ.వర్షిని అనే విద్యార్థిని 10 జీపీఏ పాయింట్లు సాధించినట్లు తెలిపారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పి.స్పందన, గీత 9.8, తెలకపల్లి సిద్ధార్థ పాఠశాలకు చెందిన కే.దీప్తి, 9.8, ఎంజెపిబిసి బాలుర పాఠశాలకు చెందిన నాగరాజు, భాను నాయక్ అనే విద్యార్థులు 9.8, కేకే రెడ్డి పాఠశాలకు చెందిన జి.యశ్వంత్, దివ్య అనే విద్యార్థులు 9.7 జీపీఏ పాయింట్లు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. అత్యధిక జీపీఏ పాయింట్లు సాధించిన, ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులను మండల విద్యాధికారి, పాఠశాల నిర్వహకులు, ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

10లో గురుకుల విద్యార్థినుల విజయభేరి

- ప్రిన్సిపాల్ జ్యోత్న



కొల్లాపూర్ రూరల్ : మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన పది ఫలితాలలో కొల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ జి.జ్యోత్స్న హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 82 మంది విద్యార్థినిలకు గాను 80 మంది విద్యార్థినిలు పాసయ్యారని తెలిపారు. ఎస్.వైష్ణవికి 10/10 జీపీఏ, జి.అశ్వినికి 9.5 జిపిఏ మార్కులు సాధించినందు కు, మహబూబ్‌నగర్ తూర్పు ప్రాంతీయ సమన్వయ అధికారిని (ఆర్‌సిఓ) విద్యు ల్లత అభినందించారు. అలాగే జి.అశ్విని విద్యార్థినికి హైదరాబాదులోని పలకను మ సీఈవో కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుకొనుటకు ఎన్నిక కావడం హర్షణీ యమని తెలిపారు. పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడానికి తోడ్పడిన ఉపాధ్యాయ బృందానికి, వైస్ ప్రిన్సిపల్స్ సి.ప్రసన్నలక్ష్మి, ఏ.కోటేశ్వరి, ప్రిన్సిపల్ జి.జ్యోత్స్నకు ఆర్‌సిఓ మేడం అభినందనలు తెలిపారని పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

పది ఫలితాల పట్ల టీఎస్ యూటీఎఫ్ అభినందన

తిమ్మాజిపేట : మండలంలోని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల మొత్తం 324 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష వ్రాయగా 295 మంది విద్యార్థులు పాసై 91.05శాతం సాధించారు. జడ్పీహెచ్ఎస్ ఆవంచ (38/41) 92.68 శాతం, రాగా చేగుంట జడ్పీహెచ్ఎస్ (22/24) 91.67శాతం, గోరిట జడ్పీహెచ్ఎస్ (33/34) 97.06శాతం, మరేపల్లి జడ్పీహెచ్ఎస్ (29/32) 9.63 శాతం, పోతిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ (16/17) 94.12శాతం, తిమ్మాజీపేట్ జడ్పీహెచ్ఎస్ తెలుగు మీడియం (89/77) 86.52శాతం, తిమ్మాజీపేట ఉర్దూ మీడియం (4/4) 100శాతం, కేజీబీవీ తిమ్మాజీపేట (30/34) 88.24 శాతం మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. మండలం మొత్తంగా 91.05 శాతం ఉతీర్ణత సాధించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు రావడం పట్ల టీఎస్ యూటీఎఫ్ మండల కమిటి హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు యూటీ ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.నసీర్, ఎం.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని మండల వ్యవసాయ అధికారి బిజినేపల్లి, లట్టుపల్లి, వడ్డెమానులో విత్తన, క్రిమిసంహారక, ఎరువుల లైసెన్స్ దుకాణాలు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా డీలర్లకు సీజన్‌లో ప్రతి సోమవారం స్టాక్ రిపోర్టు ఇవ్వాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్లు ఇంకా సర్టిఫై చేసుకొని వాళ్ళు రేపటిలోగా చేసుకోవాలని తెలిపారు. లైసెన్సులు రెన్యువల్‌కు ఉన్నట్టయితే నెల రోజుల ముందే ఆన్‌లైన్‌లో చేసుకోవాలని తెలిపారు. పెస్టిసైడ్ లైసెన్స్‌లో ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు లేనియెడల అట్టి స్టాక్‌ను సీజ్ చేస్తామని తెలిపారు. ఫర్టిలైజర్‌లో ఫార్మ్ ఎంట్రీ లేనట్లయితే అలాంటి స్టాక్‌ను సీజ్ చేయడం జరుగుతుందని డీలర్లకు తెలిపారు. అనంతరం వడ్డేమాన్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం పరిశీలించారు. రైతులు తన ధాన్యాన్ని అమ్ముకు నేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించి టోకెన్స్ తీసుకోవాలన్నారు. ఏ గ్రేడు వడ్ల రూ.2,203 కొనుగోలు చేస్తామన్నారు. రైతు సోదరులకు విజ్ఞప్తి ఏమనగా ఎండలు బాగా ఉన్నందున రైతులు తగు చర్యలు తీసుకొని బయటకు వెళ్లాలని సూచించారు. వడ్ల కొనుగోలు కేంద్రం దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, సెంటర్ ఇన్చార్జ్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

- ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు రుచేశ్ జైవన్షి, సౌరబ్

నవతెలంగాణ-కందనూలు

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లతో జిల్లా వ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకో వాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు రుచేశ్ జైవన్షి, వ్యయ పరిశీలకులు సౌరబ్ అన్నారు. మంగళవారం కలెక్టరే ట్‌లోని సమీకృత సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా పరిశీలకులు రుచేశ్ జైవన్షి, వ్యయ పరిశీ లకులు సౌరబ్, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ కుమార్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ 12(ఎస్సీ) పార్లమెంట్ నియోజవర్గం సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు, సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలైన్ టీంల బాధ్యతలను తెలిపారు. ఎన్నికల్లో పోటీలో ఉండే అభ్యర్థి ఖర్చు చేసే ప్రతి పైసా ఎన్నికల వ్యయంలోకి వస్తుందని, అందుకు ప్రతి అభ్యర్థి వ్యయ వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. అలాగే ఎన్నికల ఖర్చు రూ.95లక్షలు దాటకూడదని, అన్ని రకాల రిజిస్టర్లు తప్పకుండా మెయింటెన్ చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నేరుగా జనరల్ అబ్జర్వర్ రుచేష్ జైవన్షి, సెల్ నెంబర్ 8790015179, వాట్సాప్ ద్వారా కానీ మెసేజ్ కానీ అభ్యర్థులు, ప్రజలు ఎవరైనా సమాచారం ఇవ్వొచ్చున్నారు. Email id- observernagarkurnool@gmail.com, మెయిల్ ఐడి ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్, ఎన్నికల వ్యయా సంబంధించిన ఫిర్యాదుదారులు కలుసుకొని తమ ఫిర్యాదులను



అందజేయొచ్చన్నారు. ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయదలచిన వారు అబ్జర్వర్ సెల్ నెంబర్ 8019832010కు ఫోన్ చేయొచ్చన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు సమావేశంలో అబ్జర్వర్ల దృష్టికి తీసుకురాగా ప్రత్యేకంగా లిఖితపూర్వకంగా నోట్ చేసుకొన్నారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయకుమార్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికల కమిషన్ నియమనిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఫిర్యాదులను ప్రజల 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సీ-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు. ఆర్వో కార్యాలయాల వద్ద నియోజకవర్గం నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న అధికారిని నియమించామని, వీరి ఆధ్వ ర్యంలో నియోజకవర్గంలో ఎలాంటి శాంతిభద్రతలకు ఇబ్బందులు కలగకుండా అనుమతులు పారదర్శకంగా జారీ చేస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సమ యంలో పార్టీల అభ్యర్థులు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తమ కార్యక్ర మాలు సక్ర మంగా నిర్వహించాలని ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఆ దిశగా విధులు సమర్థవంతంగా నిర్వహించాలని సాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లతో జరిగిన శిక్షణలో సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అందుకు సంబంధించి శిక్షణ ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజు చేయాల్సిన విధులను మైక్రో అబ్జర్వర్లకు వివరించారు. అందరూ అధికారులు కలిసి ఎన్నికల పర్వాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. పోలింగ్ రోజు ఉదయం మాక్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి 19 మంది అభ్యర్థులు కావున రెండు బ్యాలెట్ యూనిట్లను కంట్రోల్ యూనిట్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకోవాలన్నారు. వీవీ ప్యాట్ యూనిట్‌ను సరైన పద్ధతిలో అనుసంధానం చేయాలన్నారు. ఈ బాధ్యతను మైక్రో అబ్జర్వర్ జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. మైక్రో అబ్జర్వర్ పోలింగ్ స్టేషన్‌లోని అధికారులందరు పోలింగ్ సజావుగా సాగేలా చూడాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. సెల్ నెంబర్ 8790015179, ఎలాంటి సందేహాలు ఉన్న నేరుగా ఫోన్ చేయొచ్చని లేదా వాట్సాప్ ద్వారా లేదా ఈమెయిల్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు. పోలింగ్ బూతులో చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలన చేసుకోవాలన్నారు. తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లు చేపట్టే విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్ వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఎన్నికల ట్రైనింగ్ అధికారి గోపాల్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

- అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మీ నారాయణ

నవతెలంగాణ-తెలకపల్లి



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాల వద్ద తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలని నాగర్‌కర్నూలు జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మీ నారాయణ కోరారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దూరులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రంలో నీటి వసతి, మాయచ్చర్, మీటరు, వేయింగ్ మిషన్, తార్పాలిన్స్, సబ్ కమిటీస్, పుస్తకాలు అన్ని సరి చూసుకొని కొనుగోలు సెంటర్‌కు వచ్చిన వారిని మాత్రమే వరి కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వడ్ల మొదటి ఏ-గ్రేడు క్వింటాల్‌కు రూ.2,203, సాధారణ గ్రేడు రూ.2,183 క్వింటాలుకు ధర ఉంటుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం, ఏఈఓ ధ్రువీకరణ పత్రం వంటివి తీసుకొని రావాలని సూచించారు. వీటి ద్వారా ట్యాబ్ యందు నమోదు చేయబడుతుంది కాబట్టి నేరుగా రైతు యొక్క బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది. కావున అందరూ రైతులు సకాలంలో అమ్మటానికి ఐకేపీ కేంద్రాలు పెద్దూరు, గట్టునెల్లికుదురు, గట్టు రాయిపాగుల, గౌతంపెల్లి, తెలకపల్లి, కారువంగా, నడిగడ్డ ఏడు సెంటర్లు ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్నారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వెంకటేష్, ఫైనాన్స్ ఏపీఎం నిరంజన్, గ్రామ సంఘం కార్యదర్శి స్వాతి, వీవోఏ భార్గవి, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల ఫలితాలపై సమీక్ష

- ఫెయిలైన వారికి రెమెడియల్ క్లాసులు నిర్వహించాలి
- సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెరగాలి
- జిల్లా అధికారి వెంకటరమణ

నవతెలంగాణ- కందనూలు

మార్చి 2024లో నిర్వహించిన ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలపై నాగర్



కర్నూల్ జిల్లా ఇంటర్ విద్యార్థి నోడల్ అధికారి జి.వెంకటరమణ సమీక్ష నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల టోటల్ ఫలితాల పై, ప్రతి సబ్జెక్టు ఫలితాలపై, ప్రతి అధ్యాపకుని సబ్జెక్టులో హాజరైన మరియు ఉత్తీర్ణత సాధించిన విషయాలపై ఉత్తీర్ణత శాతాన్ని జిల్లా కేంద్రంలోని ఇంటర్ విద్యా కార్యాలయంలో విశ్లేషించారులి. ఫెయిలైన విద్యార్థులకు రాబోయే అడ్వాన్స్ సప్లిమెం టరీ పరీక్షలు మే 2024 చివరి వారంలో నిర్వహించబడునని, ఆలోగా ఫెయిలైన విద్యార్థులకు రెమెడియల్ శిక్షణా తరగతులు సంబంధిత అధ్యాపకులు బోధించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఇంటర్ విద్యాధికారి జి.వెంకట్రమణ తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలలో హాజరు కొరకు మే నెల రెండవ తారీకు లోపల సప్లిమెంటరీ ఫీజు చెల్లించాలని ఇంటర్ విద్య నోడల్ అధికారి సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రిన్సిపాల్ అసోసియేషన్ సహాధ్యక్షుడు రంగరాజుల మాధవరావు జిల్లా ప్రిన్సిపాల్ అసోసి యేషన్ అధ్యక్షులు దున్న గోపాలరావు జిల్లాలోని ప్రిన్సిపాల్స్ ప్రభాకర్ వర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, బళ్లారి శేఖర్, డి.రాజశేఖర్, సబేరా కాతూన్, సుధారాణి, అనసూయ, సీనియర్ అధ్యాపకులు బగవేణి నరసింహులు, సుప్రజాత, గంటా వినయ్ కుమార్, మహబూబ్‌అలీ, తిరుపతయ్య, నోడల్ ఆఫీస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎంఏ నిరంజన్ పాల్గొన్నారు.

ఏఎస్ఐ నరసింహకు సన్మానం



నవ తెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా ఈగలపెంట పీఎస్‌లో 10 సంవత్సరాల నుండి కోర్టు లైజన్ ఆఫీసర్‌గా పని చేస్తూ, మంగళవారం రిటైర్మెంట్ అయిన సందర్భంగా ఏఎస్ఐ నరసింహను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఘనంగా సన్మానించారు. 35 సంవత్సరాలు డిపార్ట్మెంట్‌లో మంచి సర్వీస్ అందించారని కొనియాడారు. మిగతా జీవితాన్ని కూడా కుటుంబంతో ఆనందంగా ఉల్లాసంగా ఉత్సాహంగా గడపాలని, మనసును సంతోషపరిచే గుళ్ళు గోపురాలు అన్నీ తిరిగి చూడాలని, శేష జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ గడపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ టీఏ భరత్, డీఎస్పి సత్యనారాయణ, ఏవో కృష్ణయ్య, ఎస్‌పిసిసి బాలరాజ్, నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ వెల్ఫేర్ అధ్యక్షుడు ఏఎస్ఐ గుణశేఖర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపితే రెండు రోజుల జైలు శిక్ష : ఎస్పీ



నాగర్‌కర్నూల్ జిల్లా పరిసర ప్రాంతాల్లో మద్యం సేవించి వాహన నడిపిన ఒకరికి మంగళవారం జిల్లా సెకండ్ క్లాస్ న్యాయమూర్తి రామయ్య రెండు రోజులు జైలు శిక్షతోపాటు రూ.2,100 జరిమానా విధించారు. ఇందుకు తోడ్పడిన నాగర్‌కర్నూలు ఎస్సై గోవర్ధన్‌ను, సీడీఓ గుణశేఖర్‌ను ఎస్పీ ప్రశంసించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష పడిన వారిలో చిన్న చిన్నయ్య గద్వాల్‌కు చెందిన వ్యక్తి ఒకరు. ఆ విధంగానే జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరికీ, మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ఎవరైనా సరే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఘాటుగా హెచ్చరిక జారీ చేశారు.

మల్లు రవిని గెలిపించాలి : మంత్రి జూపల్లి

నవతెలంగాణ-కోడేరు



నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కృషిచేసి నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని అధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్ల మెంట్ అభ్యర్థి మల్లురవి నిరంతరం కాంగ్రెస్ పార్టీకి తన జీవితాన్ని అంకితం చేసి ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉంటూ ప్రజలకు సేవ చేసిన కృషివలుడు మల్లు రవి అని అన్నారు. ఈ ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవినీ గెలిపించుకుంటే నాగర్‌కర్నూల్ జిల్లా రూపురేఖలు మారతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, నక్క వేణుగోపాల్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నింట మేమే.. యంత్రమై కదలాడే

- నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే

తిమ్మాజిపేట : ఎన్నో దశాబ్దాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాల్లో మార్పు లేదు. నేటికి కార్మికులకు కనీస వేతనాలు అందని పరిస్థితి చట్టాలు చేసిన పాలకులు వాటిని అమలు చేయడం లేదు. పోరాటాలే ఊపిరిగా తమ హక్కుల సాధన కోసం కార్మికులు నిరంతరం పోరాడుతున్నారు. తెలంగాణలోనైనా కార్మికుల తలరాతలు మారుతున్నాయా లేక పాతపాటేనా అని కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఏడాదికి ఒక్కసారి వచ్చే మేడే గురించి రాజకీయ పార్టీలు నాయకులు కార్మికుల అభ్యున్నతి కోసం ఎన్నో ప్రసంగాలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం పట్టించుకోవడం లేదు. సరైన జీతాలు లేక కార్మికులు దిన దిన గండంగా బతుకు బండిని ఈడుస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికులను బానిసలుగా చూస్తున్నారే తప్ప ఉద్యోగులుగా చేయడం లేదు. లక్షల సంఖ్యలో తెలంగాణలో కార్మికులు ఉన్నారు. కార్మికుల చట్టాలను అమలు చేసిన వారికి ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ నిర్ణీత పనిగంటలు కల్పించాలని ఆందోళనలు చేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయకుండా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



జిల్లాలో 78పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా నుండి పది ఫలితాల్లో 91.57శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రాష్ట్ర విద్యా శాఖ ద్వారా వెలువరించిన 10వ తరగతి ఫలితాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులు 91.57శాతం ఉత్తీర్ణత సాధించారని, ఇది గత సంవత్సరం కంటే 1.5 శాతం ఎక్కువ అని తెలిపారు. జిల్లా నుండి 10507 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షకు హాజరు అవ్వగా 9621మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సంవత్సరం నాగర్‌కర్నూలు జిల్లాలో 78 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. అందులో 21 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కాగా, 6 కేజీబీవీలు, వివిధ మేనేజ్‌మెంట్ల పాఠశాలలు ఉన్నాయన్నారు. జిల్లాలోని కేజీబీలో 96.49 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. తెలకపల్లి మండలంలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న లాల్‌కుమార్, ఉదయ్‌కిరణ్ ఇద్దరు విద్యార్థులు 10/10 మార్కులతో ఉత్తీర్ణత సాధించారని ఆ విద్యార్థులను కలెక్టర్ ఉదయ్ కుమార్ మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అభినందించారు.

మైనారిటీ గురుకులలో వందశాతం ఉత్తీర్ణత

కొల్లాపూర్ రూరల్ : మండల కేంద్రంలో గల మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థినులు పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనపరిచినారు. వారిలో పి.యాస్మిన్ 9.3, ముస్కాన్ 9.3, అఫ్సన 9.2, సమీరా 9.2, అమూల్య 9.0 జీపీఏతో పాటు విద్యార్థినిలందరు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా ప్రిన్సిపాల్ జి.నిరుప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

10/10 సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన



కందనూలు : పదోతరగతి పలితాలలో 10/10 జీపీఏ సాధించిన గీతాంజలి స్కూల్ విద్యార్థులని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇలాగే బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని, తల్లితండ్రులకి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంజేపీ విద్యార్థి విజయకేతనం



కోడేరు : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపులే విద్యార్థిని గీత పదో తరగతి ఫలితాల్లో విజయదుందుభి మోగించింది. అయితే గీత 5వ తరగతి నుంచి కోడేరు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పదో తరగతి వరకు చదువుతూ మంగళవారం ప్రకటించిన పది ఫలితాల్లో 10/10 పాయింట్లు సాధించడంతో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ఎంతో కృషి చేసి గీత మాదిరిగా చదివి ఉన్నత మార్కులు సంపాదించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోడేరు మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్ రేష్మి అన్నారు.

తెలకపల్లిలో ప్రారంభమైన ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-తెలకపల్లి



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలకపల్లి బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బి.సత్యం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ని నాగర్‌కర్నూల్ ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆర్ కృష్ణయ్య, సురేష్, మాజీ వార్డ్ సభ్యులు సాయిరాం, రమేష్, లక్ష్మణ్, రాకేష్, ఆర్.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీరుస్తున్న రెవెన్యూ కార్యాలయ సిబ్బంది



ఉప్పునుంతల : ఎండల్లో తిరిగి తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్న పేద ప్రజలకు దహార్తిని తీరుస్తూ ఉపశమనం కలిగిస్తున్న ఉప్పునుంతల మండలం రెవెన్యూ కార్యాలయం సిబ్బంది. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన మట్టి కుండలోని చల్లటి నీటిని ఏర్పాటు చేశారు. దీంతో ఎండల నుంచి ఉపశమనం పొందడానికి ఈ కుండా ఎంతో ఉపయోగపడుతుంది. ఆరోగ్యానికి ఉపయోగపడేలా మట్టి కుండలో నీరు సహాయ పడుతున్నాయి. దీంతోపాటు చల్లటి నీటీ వలన శరీరంలోని ఉష్ణోగ్రతను సమతాస్థితిలో ఉండేలా, వడదెబ్బ నుంచి రక్షణ పొందేలా ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వం కార్యాలయం వద్ద చలివేంద్రాలను నెలకొల్పారు. ప్రజలు నీటిని తాగుతూ ఎండ నుంచి రక్షణ పొందుతున్నారు. తాగునీటి సౌకర్యం కల్పించిన తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పెంట్లవెల్లి : వేసవి కాలం రీత్యా తాగునీటి సమస్య ప్రజలను ఎంతగానో ఇబ్బంది పెడుతుంది. తాగునీటికి శాశ్వత పరిష్కారం దొరకక ప్రజలు ఎంతగానో ఇబ్బంది పాలవుతున్నారు. ఈ సమస్యను మంచాలకట్ట గ్రామ ప్రజలు, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన గత నెలలో మంచాలకట్ట గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ ఆయన పలు సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటికి పెద్దపీట వేస్తానని అన్నారు.ఆయన సహకారంతో మంచాలకట్టలో తాగునీటి కోసం బోర్లను డ్రిల్ చేయించారు. ఒకటి రెండు బోర్లు విఫలమైన సమస్యను పట్టు విడవక ప్రయత్నించడంతో బోరు సక్సెస్ అయింది. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు మాట్లాడుతూ తమ తాగునీటి సమస్య ఇక తీరినట్లేనని దీనికి సహకరించిన మంత్రి, నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్బా గోవిందు, కోటం కురుమయ్య, మధుగం వెంకటేష్ , జాగటి మద్దిలేటి, కావలి బాలు , గొడుగు పెద్ద నరసింహ, జాగటి నిరంజన్, కావలి ధనంజయ్, రామచంద్రుడు పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయండి

- జిల్లా ఉపాధ్యక్షుడు వై. చెన్నప్ప



ఊట్కూర్ : మే డేను విజయప్రదం చేయలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) జిల్లా ఉపాధ్యక్షుడు వై. చెన్నప్ప పిలుపునిచ్చారు. ఉట్కూరు మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బీఓసీ జిల్లా ఉపాధ్యక్షుడు వై చెన్నప్ప, కే కృష్ణయ్య. చిన్న బాలు హనుమంతు మేడే ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ అనుబంధమైన బీ ఓ సీ నాయకులు వై. చెన్నప్ప, చిన్న బాలు మాట్లాడుతూ కార్మిక హక్కులు , ఎనిమిది గంటల పని దినాలు, సమ్మె కార్మిక పోరాట ఫలితంగా 1871 లో చికాగో నగరంలో కార్మిక డిమాండ్ల సాధించిన రోజు వారి త్యాగ ఫలితంగా రక్త తర్పణంతో మే 1న మేడే ఉత్సవాలను ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల దినం అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అని , 138 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన మేడే ఉత్సవాలు నేటికీ కార్మిక హక్కుల కోసం పోరాటా స్ఫూర్తిని నింపుతున్నాయన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మికుల సాధించుకున్న 29 లేబర్ చట్టాలను 4 లేబర్ కోడ్‌లను సవరించి ఓకే చేసిందన్నారు.దీంతో బడా పారిశ్రామికవేత్తలకు ,కార్పొరేట్లకు , విదేశీ కంపెనీలకు చట్టాలు మార్చి వేసిందన్నారు, తిరిగి కార్మికులను 12 గంటలకు పైగా పని చేసే విధంగా చట్టాలు సవరించిందని పేర్కొన్నారు. యాజమాన్యం కోసం మరింత దోపిడీని కొనసాగించే విధంగా కార్మిక చట్టాలు సవరణకు పూనుకున్నారన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా ఉపాధి, విద్య , ఆరోగ్యం, ఉద్యోగ భద్రత , జీవన భద్రత , హక్కుల సాధన కోసం ప్రతిజ్ఞ చేయువలసిన అవసరం మే డే స్ఫూర్తిగా మేడే ఉత్సవాలను జరుపుకుందామని పిలుపునిచ్చారు. దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు , వ్యతిరేక చట్టాలు , తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణ, అంగన్వాడీ ,ఆశా, సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ మే డే ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. మండలంలో ఉట్కూర్ పగిడిమర్రి , వల్లంపల్లి , అమీన్పూర్, పెద్దజెట్రం , నిడుగుర్తి , అవుస లోనిపల్లి , పెద్దపొర్ల , పులిమామిడి తదితర గ్రామాల్లో కార్మికులు పెద్ద ఎత్తున మేడే ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిడుగుర్తి నరసింహ , అంజయ్య , బాలప్ప, కార్మికులు పాల్గొన్నారు.

వాల్టా చట్టానికి తూట్లు..!

- మండలంలో యదేచ్ఛగా కలప వ్యాపారం
- జాడ లేని అధికారుల తనఖీ
- ఇష్టరాజ్యంగా కలప వ్యాపారులు

ఊట్కూర్ : మండలంలో అక్రమ కలప వ్యాపారం రవాణా కొనసాగుతోంది. కొంతమంది కలప వ్యాపారస్తులు అక్రమ సంపాదనే ధ్యేయంగా చెట్లను నరికి ఇటుక బట్టీలకు తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెట్లను నరికి వేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. మరోపక్క ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి హరితహారం పేరుతో మొక్కలను పెంచడానికి ప్రతి సంవత్సరం కార్యక్రమం చేపడుతుంటే మరోపక్క కలప వ్యాపారస్తులు మాత్రం అక్రమంగా పెద్ద పెద్ద చెట్లను నరికి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి మండలంలో నెలకొన్నది. యాప, తుమ్మ , చింత తదితర చెట్లను నరికి ఇటుక బట్టీలకు లేదా కట్టెల మిషన్‌లకు తరలిస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లను అక్రమంగా నరికి వేస్తున్న వ్యాపారస్తులను అధికారులు గుర్తించి శాఖ పారంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. కలప అక్రమ రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోక పోవడంతో వారి వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నట్లు విమర్శలు లేకపోలేదు. మండలంలో వాల్టా చట్టం అమలు కావటం లేదని, దీంతో ఇష్టారాజ్యంగా చెట్లను వ్యాపా రస్తులు నరికి వేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లను నరికి వేస్తున్న వారిపై చట్టపరంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

వృక్షాలకు రక్షణ కరువు..

మండలంలో వృక్షాలకు రక్షణ కరువైందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు . మండలంలోని పులిమామిడి, బిజ్వార్ గ్రామాల మధ్య ఇటీవల వృక్షాలను వ్యాపారస్తులు నరికి అక్రమంగా కలప తరలిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.చెట్లను నరికి ఇటుక బట్టీలకు ఎక్కువ మొత్తంలో సరఫరా అవుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. జక్లేర్ , మక్తల్ ప్రాంతంలో చాలా ఇటుక బట్టీలు ఎక్కువ శాతంలో ఉన్నాయని, ఇటుకను కాల్చడానికి ఎక్కువ శాతం కట్టెలను వినియోగించుకుంటారని, ఇటుక బట్టీలు ఎక్కువగా కావటంతో చెట్లను నరికి సరఫరా చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇటుక బట్టీల వారికి ఇటుకలు కాల్చడానికి కట్టెలు ఎక్కడి నుండి వస్తున్నాయని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు . ఇలాగే చెట్లను నరికే పరంపర కొనసాగిస్తే రాబోయే రోజుల్లో చెట్లు కనుమరుగయ్యే పరిస్థితి లేకపోలేదని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్న ఫారెస్ట్ అధికారులు మండలంలో నిఘా ఉంచి అక్రమంగా చెట్లను నరకి వేస్తున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకుంటే కొంతమేరకు చెట్లను రక్షించే వారవుతారని ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా అధికారులు వాల్టా చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని చెట్లను రక్షించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





చెట్లను నరికి వేస్తున్న వారిపై.. చర్యలు తీసుకోవాలి



అక్రమంగా చెట్లను విచ్చలవిడిగా నరికి వేస్తున్నారని అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఫారెస్ట్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి. వాల్టాచట్టాన్ని అధికా రులు పటిష్టంగా అమలు చేయాలి.

– బిజ్వార్ మహేష్ గౌడ్,
తెలంగాణ విద్యావంతుల వేదిక
ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయ కార్యకర్త.

ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన ఉత్తీర్ణత





ఊట్కూర్ : మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలో 100శాతం, ఒక పాఠశాలలో 98శాతం మరో పాఠశాలలో 93శాతం, మరో పాఠశాలలో 96శాతం విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాధించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో 98 శాతం, కేజీబీవీ ఊట్కూర్ లో 100శాతం, బిజ్వార్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 100శాతం , ఉట్కూరు జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో 96శాతం, ఉర్దు మీడియంలో 93శాతం చిన్న పొర్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ తెలుగు మీడియం 100శాతం పులిమామిడి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థుల ఫలితాలు సంతృప్తికరంగా రావటం పట్ల పీఆర్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు లక్ష్మారెడ్డి , మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, కె భాస్కర్ , నాయకులు ఆర్ చంద్రశేఖర్ రెడ్డి , శేఖర్ రెడ్డి , అనిల్ కుమార్ , సత్యపాల్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు.

అందరూ సమానమే..

- జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు



ఊట్కూర్ : సమాజంలో కుల,మత బేధాలు లేకుండా అందరూ సమానమేనని, ప్రభుత్వ ఆస్తులు అందరికీ సమానంగా వర్తిస్తాయని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ ,పోలీస్ శాఖల అధికారులు ప్రజలకు సూచించారు. మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలో పోలీసు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, పోలీసులు ప్రతి నెల చివరిరోజు గ్రామాలలో ప్రజలకు, గ్రామ పెద్దలకు, యువకులకు, విద్యార్థులకు హక్కులపై వివరించారు. సమాజంలో ఎలాంటి మూఢనమ్మకాలు లేకుండా కులా, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ సమానమేనని , ప్రభుత్వ ఆస్తులు అందరికీ సమానంగా వర్తిస్తాయని, అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలకు వివరించారు. గ్రామాలలో ప్రజల హక్కులపై ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటిని చట్ట ప్రకారం సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అధికారులు ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవి ఖోఖో శిక్షణ శిబిరం

మక్తల్ : నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఖోఖో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్నిలో ఉదయం 8 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని వ్యాయామ ఉపాధ్యాయురాలు ఖోఖో కోచ్ రూప మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే వేసవి ఉచిత శిక్షణ శిబిరంలో గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలు శిబిరానికి హాజరై ఖోఖో క్రీడల్లో నైపుణ్యతను సాధించుకోవాలని సూచించారు. నెల రోజుల పాటు ఖో ఖోలో శిక్షణ పొందిన అనంతరం జిల్లా రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో రాణించేందుకు వీలుంటుందని , గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు ఈ వేసవి ఉచిత ఖోఖో శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

బస్‌షెల్టర్ లేకా.. ప్రయాణికుల పాట్లు

- గంటల తరబడి నిరీక్షణ
- పట్టించుకోని అధికారులు
- బస్‌షెల్టర్ నిర్మించాలని ప్రయాణికుల వేడుకోలు



క్రిష్టా : బస్ షెల్టర్ లేక ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నపరిస్థితి నెలకొంది. ఇక్కడ బస్ షెల్టర్ లేకపోవడంతో ఎండ, వానాకాలంలో ప్రయాణికులు అవస్థలు పడుతున్న పరిస్థితి. పై చదువుల కోసం పట్టణాలకి వెళ్లేందుకు ఎండలోనే నిరీక్షిం చాల్సి వస్తోందని విద్యార్థులు పేర్కొంటున్నారు. కృష్ణ మండలంలోని గుడెబల్లూర్ గ్రామ బైరోడ్ ప్రధాన కూడలి వద్ద రెండు రాష్ట్రాలకు వెళ్లే జాతీయ రహదారి కావడంతో నలుమూలల ప్రయాణికులు వందల సంఖ్యలో రాకపోకలు కొనసాగిస్తుంటారని పేర్కొన్నారు. నిత్యం ఇక్కడి నుంచే ఇటు కర్ణాటక రాష్ట్రం యాదగిరి, రాయచూర్, కల్బురిగి, జిల్లాలకు మక్తల్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రధాన సెంటర్‌గా ఉంది. పైగా విద్యా సంస్థలకు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఇక్కడి నుంచి మండల కేంద్రానికి వెళ్లవలసి ఉంది. ఆర్టీసీ బస్సుల కోసం రోడ్డుపైనే నిరీక్షించాల్సి పరిస్థితి దాపురించిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్‌షెల్టర్ లేకపోవడంతో బస్సుల కోసం షాపులు, హొటల్లు, కిరాణాషాపుల ఎదుట ప్రయాణికులు నిల్చొని వేచి చూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని, బస్సుల కోసం గంటలకొద్దీ ఎర్రటి ఎండలో రోడ్డుపక్కనే వేచి ఉండాల్సి వస్తోంది. వర్షాకాలం కొద్దిపాటి వర్షం కురిసినా తలదాచుకునేందుకు చోటులేక లగేజీ, పిల్లాపాపలతో తడవాల్సి వస్తోంది. మండలంలోని గుడెబల్లూర్ గ్రామ బైరోడ్డు ప్రాంతంలో బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు ఎన్నో ఏళ్లుగా విజ్ఞప్తులు చేస్తున్నా ఫలితం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. రెండు రాష్ట్రాలకు వెళ్లే జాతీయ రహదారి కావడంతో ఇటు కర్ణాటకకు, హైదరాబాద్ ప్రాంతం వైపు వెళ్లే ప్రయాణికులు బైరోడ్ వద్ద ఉన్న రిక్వెస్ట్ స్టాప్ నుంచే బస్‌లలో ఎక్కుతుంటారు. రెండు రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులు రోజూ వందలాది మంది ఎక్కే ఈ స్టాప్ వద్ద దిగి వారి ప్రాంతానికి వెళ్తారని, బస్సు షెల్టర్ లేకపోవడంతో ఎండకు, వానకు తడుస్తూ అవస్థలు పడుతున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ స్టాప్ వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని, చాలా రోజులుగా ప్రతిపాదనలు ఉన్నా ఇంతవరకు అది సాధ్యపడలేదని, స్థానిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతామని పలువురు వాగ్దా నాలు చేసినా అవి కార్యరూపం దాల్చడం లేదని, బై రోడ్డు వద్ద దిగే ప్రయాణికులకు టికెట్ ఇవ్వకుండా పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్ర శక్తి నగర్ టికెట్ ఇవ్వడం చాలా దుర్మార్గమని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణం బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టడంతో పాటు ప్రయాణికులు దిగే ప్రాంత టికెట్ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

బాలికల కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత



క్రిష్టా : పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో.. క్రిష్టా మండలం బాలికల కస్తూర్బా గురుకుల పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌ఓ శాలిని తెలిపారు. మొత్తం 56 మంది పరీక్షలు రాయగా, వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాల గుడేబల్లూర్ విద్యార్థిని కే రేణుక జీపీఏ 9.8 శాతం మార్కులను పొంది మండల టాపర్‌గా నిలిచింది. ప్రైవేటు మేరీ మెమోరియల్ పాఠశాల విద్యార్థిని జీపీఏ 9.7 మార్కులను సాధించి రెండో స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాల ఉత్తీర్ణశాతం జెడ్పీహెచ్ఎస్ కృష్ణ 95 శాతం గుడెబల్లూర్ 89, కున్సి 88.57, ముడుమాల్ 73.68 ఉత్తీర్ణత శాతం సాధించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 91 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. 299 మంది విద్యార్థులకు గాను 273 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని రేణుకను మండల విద్యాశాఖ అధికారి శాలువాతో సన్మానించారు.

తహసీల్దార్‌కు వినతి



ఇటిక్యాల : గత 80 సంవత్సరాలు నుంచి పంట భూమిలో శిస్తులోలో ఉన్నాం తమకు తెలియకుండానే భూమి ఖాతా మార్పు జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ తహసీల్దార్ వినతి పత్రం సమర్పించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని శాసనల్ గ్రామంలో రైతుల భూమి తమకు తెలియకుండానే, తమ భూమి ఖాతా మార్పు చేసుకున్నారని రైతులు ఆరోపించారు. గత 80 సంవత్సరాల క్రితం నుంచి శాసనల్ గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 200 గల భూమిలో తాము, తమ వారసులమే శిస్తులో ఉన్నామని, ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్‌లో చెక్ చేసుకుంటే తమ పేర్లు కనిపించడం లేదని తెలిపారు. తీరా చూస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లాకు చెందిన వెంకటేశ్వర రెడ్డి పై 5.10 గుంటల భూమి ఖాతా మార్పు జరిగిందని రైతులు తెలిపారు. రికార్డు అన్లైన్లో తమపై ఉన్న భూమిని తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సమాచారం లేకుండా ఖాతా మార్పు జరగడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. అక్రమంగా తమ భూమిని ఖాతా మార్పు ఎలా చేసుకుంటారని, ఆన్‌లైన్ సిస్టం వచ్చాక కూడా రైతుల భూములు ఇలా అనక్రాంతమైపోతే తాము ఎవరు చెప్పుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి సాగులో ఉన్న భూమిని, రికార్డులలో పరిశీలించి తగిన న్యాయం చేయాలని తహసీల్దార్ ధరణి షాకు వినతి పత్రం అందజేసినట్లు రైతులు తెలిపారు.

3న సీపీఐ నియోజకవర్గస్థాయి సమావేశం

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణ చారి భవన్‌లో నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం స్థాయి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుల, సీపీఐ జిల్లా సమితి సభ్యుల సమావేశం నాగర్ కర్నూల్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం కోసం కృషి చేయుటకు అన్ని గ్రామాలలో కార్యకర్తలను సమాయత్తం చేయుటకు పార్లమెంటరీ పరిధిలోని నాగర్ కర్నూలు జిల్లా వనపర్తి జిల్లా గద్వాల జిల్లా రంగారెడ్డి జిల్లా పరిధిలోని నాయకులతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే, నారాయణ హాజరవుతున్నారని, నాయకులందరూ సకాలానికి హాజరు కావలసిందిగా ఏం. బాల నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్లాలి

– మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



తిమ్మాజిపేట : వందరోజుల్లో అన్ని చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు వేసుకున్నా రేవంత్ రెడ్డి అని తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగేలా కాంగ్రెస్–బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాల్సిందే నాగర్కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా సోమవారం తిమ్మాజిపేట మండలంలోని ఆర్సి తండా ఆవంచ మారేపల్లి ఇప్పలపల్లి మరికల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో ప్రత్యేకంగా సమావేశం అయి వారి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయచేసి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పు జరగవద్దు అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ చూసినా వరి కోతలు ఇయ్యాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంటు కోతలు ఉన్నాయన్నారు.రైతుబంధు కోసమని బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన 7 వేల కోట్ల సొమ్మును మాయం చేసిన రేవంత్ సర్కార్ అన్నారు. పంటకాలం పూర్తయినా రైతుబంధు ఇవ్వకుండా రైతుల నోట్లో మట్టి కొట్టిన రేవంత్ ఈ గుంపు మేస్త్రి పాలనలో అష్టకష్టాలు విద్యార్థులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ చేతగానితనం వల్ల ఓయూలో నీళ్ళు, కరెంట్ లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. ఈ ముఖ్యమంత్రి వి చిల్లర, ఉద్దెర మాటలే మాట్లాడుతున్నారు. ఎన్నికల తర్వాత కచ్చితంగా ఉచిత బస్సు ప్రయాణం ఉండదు అన్నారు. 70 ఏళ్ల వయసులో మనకు స్ఫూర్తిదాయకంగా మన నాయకుడు ప్రజల కోసం కొట్లాడుతున్నారన్నారు. ఎక్కడ వెళ్లిన ప్రజలు అన్న మేము మోసపోయినమ్ అంటున్నారని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు అన్ని వర్గాలు ఇదే మాట అంటున్నారు. ప్రతి ఇంటికి పోయి మనము చర్చ పెట్టాలే. రుణమాఫీ అయ్యిందా. ఫించన్ వస్తుందా అడగాలే. మనకు ఎంపీ ఉంటే మనకు శక్తి ఎక్కువగా ఉంటది. అందుకనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, రేవంత్ రైతులకిచ్చిన రైతుబంధు 15వేలు, కౌలురైతులకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు ఇస్తామని ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. పైగా 2 లక్షల రుణ మాఫీ ఎగ్గొట్టిండు. అవ్వాతాతలకు 4 వేల పింఛన్ ఇస్తా మని వాళ్లనూ మోసం చేసింది కాంగ్రెసే మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పి వాళ్లకు 10 వేలు బాకీపడిండు. కేసీఆర్ హయాంలో వడ్లను గిట్టుబాటు ధరకు కొన్నాం. రూ.500 బోనస్‌తో 2500కు కొంటామన్న రేవంత్... ఇప్పుడు రైతులు రూ1800 వెలకే అమ్ముకుంటుంటే ఏం చేస్తున్నడని? ఓట్ల కోసం కాంగ్రెస్ లీడర్లు వస్తే బుద్ధి చెప్పడానికి మహిళలు, చీపుర్లు, చాటలతో రెడీగా ఉన్నారన్నారు. ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం ఇస్తామన్నారన్నారు. రెండు నెలల్లో లక్ష లగ్గాలు జరిగిన ఏ ఒక్కరికి ఇవ్వలేదని రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోతే పదవి పోతుందనే భయం స్పష్టంగా కనిపిస్తోందని, దేవుళ్లపై ఒట్టు పెట్టుకుంటూ రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ సెంటిమెంటల్ మాటలు మాట్లాడుతూ ఎన్నికల హామీలపై, నాలుగు నెలల పాలనపై మాట్లాడడం లేదన్నారు. బాండు పేపర్లు నాటకం నడవదని దేవుళ్లపై ఒట్లు పెడుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ , ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్ , మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ , నాయకులు గొర్ల వెంకటస్వామి , హుస్సేని, కొత్త వెంకటేష్ , దానం జగన్ , బాలయ్య, రఫిక్, అబ్దుల్ , అలీ పాల్గొన్నారు.

సమగ్ర విచారణ తర్వాతే.. లక్కీడిప్ తీయాలి

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలోని మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాల ఎంపికకు నోటిఫికేషన్ జారీ చేశారని, ఇందులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, సమగ్ర విచారణ అనంతరమే లక్కీ డిప్ తీయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మెడికల్ కళాశాలలో డిగ్రీతో పాటు పీజీడీసీఏ అర్హతతో ఔట్సోర్సింగ్ విధానంలో కొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. కొంతమంది అనర్హులు ప్రైవేటుగా కంప్యూటర్ సర్టిఫికెట్లను బయట కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొన్ని ప్రైవేటు కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్లు రూ.4000 నుంచి రూ. 8000 వరకు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో వాస్తవంగా అర్హులైన వారికి కంప్యూటర్ పట్ల అవగాహన ఉన్నవారికి న్యాయం జరిగే అవకాశం లేదని పేర్కొన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లక్కీ డిప్ కంటే ముందే సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలన్నారు. నిరుద్యోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని లక్షలు వసూలు చేస్తున్న ప్రైవేటు కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎంపీడీవో



అలంపూర్ : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగి ంచుకోవాలని ఎంపీడీవో జబ్బార్ సూచించారు. మంగళవారం అలంపూర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో వికలాం గులకు, వృద్ధులకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛం దంగా, తమకు నచ్చిన అభ్యర్థికి ఓటును వేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి రమేష్ బాబు, సీడీపీఓ సుజాత, డీఆర్డీఓ రూతమ్మ, ఏపీఎం ప్రవీణ, సీసీలు, వీవోఏలు, అంగన్వాడీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి

- ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



బీజేపీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో బుక్ లెట్ ను విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బీజేపీని ఓడించి లౌకిక కూటమి అయిన ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై నిధుల విడుదల విషయంలో, ఆర్థిక సహకార విషయంలో, పరిపాలనపరమైన అంశాలలో సహాయ నిరాకరణ చేస్తూ సమైఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగ బద్ధమైన గవర్నర్ పదవిని అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో చట్టసభలలో ఆమోదించిన బిల్లులను కూడా కాలయాపన చేస్తున్న బీజేపీ తీరు ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని అన్నారు. జీఎస్టీ, నోట్ల రద్దు నూతన జాతీయ విద్యా విధానం వంటి బిల్లుల విషయంలో ప్రతిపక్షాలను చర్చలో భాగస్వాములను చేయలేదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న బీజేపీని ఓడించాలని, రాష్ట్రంలో బీజేపీకి లోపాయికారిగా మద్దతు ఇస్తున్న బీ.ఆర్.ఎస్ ను ఓడించి ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరారు.చారిత్రాత్మకమైన పరిస్థితుల్లో ప్రజలు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగం సూచించిన కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకార సంబంధాన్ని విడిచి బీజేపీ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు అన్యాయం చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలను కల్పిస్తున్న బీజేపీని సాగనంపాలని పిలుపు నిచ్చారు. నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి తమ పార్టీ సంపూర్ణ మద్దతును ఇచ్చిందని, మల్లు రవిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసింహ , ఉప్పేర్ నరసింహ , మోష , వెంకటన్న , మల్లి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధరూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సత్యన్న, శ్రీనివాసులు, లాజర్, టైలర్ చిన్న, తిమ్మప్ప, గోవర్ధన్, గోవింద్ తదితరులు కాంగ్రెస నాయకులు డీ.ఆర్.శ్రీధర్ అధ్వర్యంలో జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య, నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఎం.పీ అభ్యర్థి మల్లు రవి సమక్షంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ప్రతి ఏడాది లక్ష రూపాయల సహాయం తదితర సంక్షేమ పథకాలతో అభివృద్ధి జరుగుతుందని పార్టీ మారినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్సుమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, సత్యనారాయణ, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కృష్ణమూర్తి, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, ఎంటికల హన్మంతు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

"పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ

కందనూలు : పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ అభినందనలు తెలియజేసింది.జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డా.యం.శ్రీధర్ శర్మ ప్రకటన విడుదల చేస్తూ గత ఎనిమిదేళ్ళుగా పదోన్నతులు లేకుండా ఆరేళ్లుగా బదిలీలు లేకుండా హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్ల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ అధిక పని భారం మోస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన సబ్జెక్టు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు టీఎస్ యూటీఎఫ్ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఉత్తీర్ణతా శాతాన్ని పరిశీలిస్తే 99.05శాతంతో బీసీ గురుకులాలు ముందంజలో ఉన్నాయని, 79.25శాతంతో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు చివరి స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం ఉపాధ్యాయుల కొరత అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్స్, అన్ని యాజమాన్యాల గురుకులాలు, కేజీబీవీలు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచాయని, అయితే గురుకులాల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ గెస్ట్ టీచర్లతో తాత్కాలిక బోధన జరపడం వలన ఫలితాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. అన్ని యాజమాన్యాల్లో పదోన్నతులు కల్పించి ఖాళీలను కొత్త నియామకాల ద్వారా ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే చేపట్టాలని అన్నారు.
బాలికలకు నాణ్యమైన విద్య అందిస్తున్న కేజీబీవీలలో కాంట్రాక్టు పద్ధతిన మహిళా ఉపాధ్యాయులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ కూడా మంచి కృషి చేసి 92.95శాతం ఉత్తీర్ణత సాధించడం ప్రత్యేక అభినందనీయమని వారికి బేసిక్ పే అమలు చేస్తూ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ సభ్యులు కె.శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె. బాల్‌రాజు, ఆడిట్ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

విద్యార్థులకు హార్థిక శుభాకాంక్షలు

- నందిన్నె మహాదేవ్



ధరూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. గద్వాల నియోజకవర్గంలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నందిన్నె మహాదేవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ దశ మీ జీవితంలో మలుపు తిరిగే దశ మంచి మార్గం వైపుగా వెళాలని, చెడు వ్యసనాలకు బానిసలూ కాకుండా జీవితంలో ఒక లక్ష్యం ఏర్పర్చుకొని లక్ష్యం సాధించే దిశగా భవిష్యత్‌లో అత్యున్నత స్థాయికి ఎదిగేవిధంగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకొనే విదంగా ఉన్నత చదువులు చదివి గద్వాల ప్రాంతానికి, మీ గ్రామానికి, మీ తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

మరమ్మతుల పనులు పూర్తి చేయండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతుల పనులను వేసవి సెలవులు ముగిసేలోపు పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన నిర్మాణపు పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులన్నింటినీ గ్రౌండింగ్ చేసి మే, 3వ తేదీ నుంచి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చేపట్టే పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు వారాంతపు నివేదికలను తప్పనిసరిగా అందజేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఇప్పుడే తెలియజేయాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో కమిటీలతో పాటు ప్రతి మండలానికి నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పాఠశాలల్లో అవసరం మేరకు.. తరగతి గదుల తాత్కాలిక మరమ్మతులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ లాంటి మౌలిక వసతుల కల్పనకు పనులను చేపట్టి ఈ మాసం వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీఆర్డీఓ నర్సింగరావు, డీఈవో ఇందిర, ఎంఈఓలు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్‌దే

- ఆరు గ్యారెంటీలు వారంటీ లేని పథకం
- కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- కారు గుర్తుకు ఓటేద్దాం.. గద్వాలను అభివృద్ధి చేసుకుందాం
- నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిని గెలిపిద్దాం కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



ధరూర్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో బాగంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే గ్రామాల్లో సరైన సదుపాయాలు లేక ప్రజలు ఎన్నో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని అన్నారు.రైతులకు నీళ్లు , కరెంటు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదని మళ్లీ ఎంపీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ మీ ముందుకు వస్తుందన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ నేను కూడా నడిగడ్డ వాసిని , బహుజన బిడ్డని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. బీఆర్ ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. తనను నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే ఢిల్లీలో మీ తరపున ప్రశ్నించే గొంతు అవుతానని, గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మే 13వ తేదీన కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , పటేల్ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు డీ.ఆర్ విజయ్, ఉరుకుందు, రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, సత్యం రెడ్డి, చక్రధర్ రావు, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, డీ.వై రామన్న, ఈశ్వరయ్య, రంగస్వామి, శ్రీరాములు, రాఘవేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, హనుమంతు రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, అంజి సాగర్, మల్లికార్జున్ రెడ్డి, అంబ్రహం , నాసిర్, పురుషోత్తం రెడ్డి , భరత్ సింహ రెడ్డి, సంజీవ్, నాయకులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

ఇచ్చిన హామీలను అమలు చేస్తాం..

- భారీ మెజార్టీతో కాంగ్రెస్‌ని గెలిపించాలి
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- అధిక సంఖ్యలో కాంగ్రెస్‌లోకి వలసలు
- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



ఊరుకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలు చేస్తుందని.. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ లక్ష్యమని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన సుమారు 40 మంది బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి అధిక మెజార్టీతో ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం పార్టీ అహర్నిశలు కష్టపడుతుందని తెలిపారు. గ్రామానికి చెందిన కొంతమంది టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. జగినా లపల్లి గ్రామంలో అమ్మపల్లి తండాకు కొంతమంది రోడ్డుకు అడ్డంగా గోతులు తీసి రాకపోకలు నిలిపి వేశారని తండావాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ల డంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఈ రోడ్డును బిటిగా మారుస్తామని హామీ ఇచ్చారు. కాం గ్రెస్ ప్రభుత్వం తోని అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. నర్సంపల్లి, గుండ్లకుంటపల్లి, ఊరుకొండ పేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పదుల సంఖ్యలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఊరుకొండ, ముచ్చర్లపల్లి, బొమ్మరాజు పల్లి, జగబోయినపల్లి గ్రామాల్లో ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు,

డబల్ ఇంజన్ పాలనలో అవినీతి అక్రమాలు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహుదూర్

నవతెలంగాణ - తిమ్మాజిపేట



డబుల్ ఇంజన్ పాలనలో అవినీతి అక్రమాలు అధికంగా జరిగాయని, డబుల్ ధరలు పెంచి రైతు నడ్డి విరచిన బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని కాంగ్రెస్ ఓటేసి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మల్లురవిని గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బహుదూర్ పిలుపునిచ్చారు. తిమ్మాజీపేట మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ధరలు ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ పెరగలేదని బీజేపీ ప్రభుత్వం రైతుకు అవసర మయ్యే వ్యవసాయ పరికరాల ధరలు పెంచి రైతును వ్యవసాయానికి దూరం చేసిందని విమర్శించారు. అంగన్వాడీ కార్యకర్తలకు సెర్ప్ లో పనిచేసే వారికి జీతాలు పెంచకుండా రైతు పండించే వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించకుండా ఉపాధి హామీ కూలీలను ఆదుకోకుండా ట్రాక్టర్ల ధరలు పెంచిన బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై జిఎస్టి భారం మోపుతూ అంబానీ ఆదానీ వంటి కుబేరులకు జీఎస్టీ ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించి అవినీతిలో కూరుకు పోయి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో డ్యాముల నిర్మాణాలు జరిగాయని దళితులకు గిరిజనులకు ప్రభుత్వ భూముల పంపిణీ చేయడమే కాకుండా పార్టీలకు కులమతాలకు అతీతంగా ఉచిత ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ధి సాధ్యమని అందరి చూపు కాంగ్రెస్ వైపు ఉందని కాంగ్రెస్ అంటేనే మల్లురవి అని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం ఆయన చేసిన సేవలు మరువలేని అన్నారు. పిలిస్తే పలికే మల్లురవిని అధిక మెజార్టీతో గెలిపించాలని అందుకోసం అందరూ ఏకం కావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరేళ్లపల్లి మనోహర్ తదితరులు ఉన్నారు.

'పది' ఫలితాల్లో.. 81.38 శాతం ఉత్తీర్ణత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర విద్యాశాఖ అధికారులు విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా 7175 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరైతే 5839 మంది విద్యార్థులు 81.38శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 3512 కు గాను 2763 , బాలికలు 3663 కు గాను 3076 ఉత్తీర్ణత సాధించగా, బాలురు 78.67శాతం బాలికలు 83.97శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి పరీక్షలో 1336 ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు



ఉండవల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో సైతం పదో తరగతి ఫలితాల్లో మంగళవారం విద్యార్థులు అత్యధిక జీపీఏ మార్కులు సాధించినట్లు మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. మానవపాడు ఉన్నత పాఠశాలలో 87 మంది విద్యార్థులు గాను 69 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 79శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. తక్కశిల ఉన్నత పాఠశాలలో 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉండవల్లి ఉన్నత పాఠశాలలో 65 మంది విద్యార్థులకు గానూ 53 మంది ఉత్తీర్ణత సాధించి 21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 9.7 సమీర్ 9.3 బీ. మహేష్ , మహాలక్ష్మి 8.7 అత్యధిక జీపీఏ సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉత్తీర్ణతతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

పుల్లూరు జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థినుల ప్రభంజనం..

మండలంలోని పుల్లూరు జ్యోతిరావు పూలే గురుకుల బాలికల విద్యాలయంలో పదో తరగతి ఫలితాల్లో మంగళవారం 75 మంది విద్యా ర్థులు గాను 75 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని రాజమణి, రొట్ల పులుసు స్వాతి, మానస విద్యార్థులు 10/10 సాధించారు. నూటికి నూరు శాతం సాధించిన విద్యార్థినులు అధ్యాపక బృందానికి సిబ్బంది, గీత మేడం కావేరి అధ్యాపకులందరికీ కృషి ఫలితంగా విజయం సాధించినట్లు తెలిపారు.

ఎస్సెస్సీలో విద్యార్థుల హవా..

పదో తరగతి ఫలితాల్లో ప్రైవేటు విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు. అబ్బ చౌరస్తాలోని వైష్ణవి ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల మేనేజ్మెంట్ ప్రకాష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవిత్ర 9.3 జీ.పీ.ఏ అత్యధిక మార్కులు వచ్చినట్లు పేర్కొన్నారు. అందరి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిట్లు పేర్కొన్నారు. మండలంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల మేనేజ్మెంట్ ఏ మురళి రెడ్డి తెలిపారు. 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సాయి చరణ్ విద్యార్థికి 9.8 జీపీఏ శ్రీజ 9.7 జీపీఏ సాధించినట్లు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు అ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి తెలిపారు. ఇద్దరు విద్యార్థులు ఫెయిల్ అయినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల కృషి ఫలితంగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

'పది'లో విద్యార్థుల ప్రతిభ

అలంపూర్ : అలంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 2023-2024 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 261 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 208 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ తెలిపారు. అలంపూర్ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల నుంచి మొత్తం 382 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 327 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ అశోక్ కుమార్ తెలిపారు. పదవ తర గతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంఈఓ శుభాకాంక్షలు తెలిపారు.

హామీలు అమలు చేయని .. ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



పెద్దకొత్తపల్లి : ఎలక్షన్లలో హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో బస్టాండ్ లోని పలు దుకాణాల, కూరగాయల, అండ దుకాణాల యజమానులతో కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పీ. నాగరాజు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు, కట్ట రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకులు, కట్ట వంశీ గౌడ్, గుంటి శేఖర్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, గన్నోజుల సునీత శ్రీ కృష్ణమాచారి, పి విజ్ఞాయ, రమేష్ రెడ్డి, చీర్ల కృష్ణయ్య, రమేష్, బాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ మషన్న పాల్గొన్నారు.